నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | ఏప్రిల్ 05.2025 | www.navatelangana.com

సుప్రీం తీర్పును స్వాగతించిన సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) కు చెందిన 400 ఎకరాల భూమిలో చెట్ల తొలగింపు, బుల్డోజర్లతో చదును చేయడాన్ని వెంటనే నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ స్వాగతిస్తున్నట్లు అపార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు ఒక ప్రకటన విడుదల చేశారు. హెచ్‌సీయూకు చెందిన 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసి కార్పొరేట్ కు కట్టబెట్టాలని ప్రయత్నంలో భాగంగా బుల్డోజర్లతో అక్కడి చెట్లను తొలగించి భూమిని చదును చేసి, జంతువులకు తీవ్ర ఇబ్బంది కలిగించే చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. దీన్ని వ్యతిరేకించిన విద్యార్థులపై లాఠీచార్జి చేయడం, అరెస్టులు అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిందని తెలిపారు.సుప్రీంకోర్టు స్టేను దృష్టిలో పెట్టుకొని ఈ భూములు వేలం వేసే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

సన్న బియ్యం పథకం పేదింటి గృహాల్లో సంతోషం

నవతెలంగాణ- జడ్చర్ల



సన్న బియ్యం పథకం పేదింటి గృహాల్లో సంతోషమని కాంగ్రెస్ నాయకులు సంగెంగోపాల్ రెడ్డి అన్నారు.జడ్చర్ల మండలం క్రిష్టారం గ్రామ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిన కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగెంగోపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జడ్చర్ల మండలంలోని క్రిష్టారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కిష్టారం గోపాల్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే సన్నబియ్యం పంపిణీ చేశారు.కాంగ్రెస్ ప్రజల పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తుందన్నారు. క్రిష్టారం గ్రామాన్ని ఎమ్మెల్యే సహకారంతో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. సన్న బియ్యం పంపిణీ చేయడం తో లబ్ధిదారులందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భీమ యాదవ్ వెంకటేష్ యాదవ్ ,శ్రీశైలం, శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలలో కలెక్టర్ తనిఖీ



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నం బియ్యం పంపిణీని చౌక ధర దుకాణాల ద్వారా పేద కుటుంబాల కార్డుదారులకు ఎటువంటి ఫిర్యాదులను ఆస్కారం లేకుండా అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ గ్రామంలో రేషన్ షాపు నం.(1486012) కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. మొత్తం ఎన్ని కుటుంబాలు ఆహార భద్రతా కార్డులు కలిగి ఉన్నాయి, ఇప్పటివరకు ఎంతమందికి బియ్యం పంపిణీ పూర్తయ్యిం దన్నారు. ఇంకా ఎంతమందికి పంపిణీ చేయాల్సింది. సన్న బియ్యం లబ్ధి దారులతో కలెక్టర్ మాట్లాడి సన్న బియ్యం పంపిణీ పై వారి అభిప్రాయం తెలుసు కున్నారు.రేషన్ షాపు సాయంత్రం తెరుస్తున్నారా అని తెలుసు కున్నారు.ప్రభుత్వం పేద లకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని,లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు..జిల్లా కలెక్టర్ వెంట మహబూబ్ నగర్ రూరల్ తహశీల్దార్ సుందర్ రాజ్ ఉన్నారు.

తిరుమలగిరి శంకర సముద్రం చెరువు పునరుద్ధరించాలని వినతి

నవతెలంగాణ హన్వాడ

మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో ఉన్న శంకర సముద్రం చెరువు ను పునరుద్ధరించాలని రాష్ట్ర ఇంజనీర్ ఇన్ చీఫ్ జనరల్ హైదరాబాద్ నందు రైతులు దరఖాస్తు చేశారు ఈ సందర్భంగా తిరుమలగిరి మాజీ సర్పంచ్ బాలకృష్ణయ్య మాట్లాడుతూ చెరువు సర్వేనెంబర్ 530 లో 65 ఎకరాల పైచిలుకు విస్తీర్ణం కలదు ఇట్టి చెరువు వెనకాల దాదాపు 150 ఎకరాల ఆయకట్టు ఉంది చెరువు నిండితే చెరువు కింద రైతు పొలాలకు రెండు పంటలు పారుతుండెను ప్రస్తుతం చెరువు పూర్తిగా పూడిపోయినది దానివల్ల చెరువు కింద భూములు ఉన్న రైతులు పంటలకు నీరు సరిగా అందక ఎండిపోతున్నాయి. చెరువుకు పూడిక తీసి కట్టని విశాలంగా చేయాలని చెరువు లోతుగా చేయాలని తెలిపారు అదేవిధంగా కట్టకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించాలని చెరువు కట్టను సుందరి కరణ చేసి ఇరువైపులా లైట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు.ఇబ్రహీంబాద్ గ్రామానికి వెళ్లడానికి అనుకూలంగా ఉంటుందని అన్నారు వెంటనే చెరువుకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మురళి రైతులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్



రాజాపూర్ మండలం రాయ పల్లి గ్రామంలో పాలెం మణెమ్మ (63) అనారోగ్యంతో మరణించారు. మృతికి బిఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. మణెమ్మ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధర్ గౌడ్, మాజీ డిప్యూటీ సర్పంచ్ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ నర్సింలు గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ చెన్నయ్య, మాజీ వార్డ్ మెంబర్ మహేష్ గౌడ్, ఉద్దేష్ గౌడ్, మాధవ రెడ్డి, పాలెం మల్లేష్ గౌడ్, కిష్టారం కేశవులు గౌడ్, పాలెం మల్లేష్ గౌడ్, హర్షవర్ధన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పాలెం ప్రవీణ్ గౌడ్, పాశం నర్సింలు, పాలెం నరేష్ గౌడ్, గ్రామస్తులు బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్ల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

- జిల్లా పరిషత్ సి ఈ ఓ కి వినతి పత్రం

నవతెలంగాణ -మహబూబ్‌నగర్



గత సంవత్సరం జూలై నుండి ఇప్పటిదాకా పాఠశాలలో పనిచేసే స్వీపర్ల వేతనాలు విడుదల చేయాలని తెలంగాణ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నక్క చంద్రాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా పరిషత్ సిఈఓ వెంకట్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న స్వీపర్లకు 9 నెలలుగా వేతనాలు చెల్లించక పోవడం, 1623 వేతనం పొందుతున్న వారి ఒక సంవత్సరం పాత బకాయి ఏరియాస్ ఒక్కొక్కరికి సుమారు 43 వేల రూపాయలు పెండింగ్లో ఉంచి ఇవ్వక పోవడం విషాదమని తెలిపారు.తక్షణ వేతనాలు విడుదల చేసి ఆదుకోవాలని వారు కోరారు.కార్యక్ర మంలో స్వీపర్ల సంఘం నాయకులు నాగరాజు, కే నర్సింహులు,బాలరాజు, బోయరాములు, భాస్కర్,,కాజాపాషా జమీర్ పాషా, సులోచన, వెంకటేష్, నరసింహులు గౌడ్, బాలకిష్టయ్య, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఇసుక అనుమతులు రద్దు చేయాలి

- రైతులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ- మిడ్జిల్

మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూములలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని , ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని అఖిలపక్ష ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా చేశారు. సందర్భంగా పల్లె తిరుపతి ,రాజేశ్వర్, వెంకటయ్య, మాట్లాడుతూ, స్థానిక అవసరాలకు ఇసుక లేక మండల ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని మండలం నుంచి ఇతర జిల్లాలకు ఇసుకను తరలించడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయి సాగునీరుకు ,తాగునీరు లేక బోర్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను రద్దు చేయకుంటే రైతులతో కలిసి జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ యూపీ రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నరేష్ నాయక్, నాయకుల వెంకటయ్య బుచ్చయ్య రమేష్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, కొత్తపల్లి రైతులు పాల్గొన్నారు.



వాల్టా ...పల్టా

- నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు
- ప్రేక్షక పాత్ర పోషిస్తున్న అధికారులు
- ఆగం చేస్తున్న ఇసుకమాఫియా
- అందోళనలో అన్నదాతలు



నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం..వాల్టాచట్టాన్ని పక్కగా అమలు చేస్తున్నాం అంటూ ఒకవైపు అధికారులు చెబుతూ... మరోవైపు విచ్చలవిడిగా ఇసుక తరలింపుకు ఆదేశాలను ఇస్తు.. వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు.జిల్లాలో విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాల్టాచట్టాన్ని ఉల్లంగిస్తున్నారు.ఆన్‌లైన్ పేరుతో పరిమితికి మించి 10 నుంచి 20 పీట్ల దాక క్వారీలు తవ్వి ఇసుకను తరలిస్తున్నారు.ఇసుకను తీయడం వల్ల బోరు బావులు డ్రై అవుతాయని తెలిసినా.. అధికారులు దగ్గరుండి ఇసుకను తరలించడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాను. ఇసుకను అవసరాలకు మించి తరలించి పంట పొలాల్లో డంప్ చేసి ప్రధాన నగరాలకు తరలిస్తున్నారు.ప్రభుత్వం ఆన్‌లైన్ పేరుతో నిబంధనల మేరకే తరలించాలని ఒక వైపు చెబుతూ... మరోవైపు పోలీసుల కనుసైగల్లో ఇసుక తరలించడం వల్ల బోరు బావులు డ్రై అయ్యి పంట పొలాలు ఎండిపోతున్నాయని అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడం ఆందోళన కల్గిస్తోంది.



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

అధికారులు ఇసుక మాఫియాకు సహకరించడం వల్లనే ఇసుకను విచ్చలవిడిగా తరలిస్తున్నారనే విమర్శలొస్తున్నాయి. 2002లో నీరు భూమి, వృక్షాల చట్టాన్ని నీరు గార్చుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అధికారులు గుర్తించి ఇసుక రీచ్‌లు 120 వరకు ఉన్నాయి. ప్రధానంగా రెండు జిల్లాల నుండి ప్రవహించే దుందుభీనది ఇది కృష్ణానదికి ఉపనది, మధనాపూర్, కోయిల్‌సాగర్ దేవర కద్రతో అలంపూర్ సమీపంలో ఉండే కృష్ణానది లోనూ.. విచ్చలవిడిగా ఇసుకను తరలిస్తున్నారు. నిత్యం పత్రికల్లో వార్తలు వస్తున్నా.. నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. నాగర్‌కర్నూల్, మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో దుందభీ నది సమీపంలో 45గ్రామాలు ఉంటాయి ఇసుకలో ఫిల్టర్ పాయింట్ల ద్వారా బోరు బావుల 70 వేల ఎకరాలలో వరి,వేరుశనగ, పత్తి, మక్క పంటలు సాగవుతాయి.నల్లగొండ జిల్లాకు చెందిన డీండీ చింతపల్లి మొదలుకొని రంగారెడ్డి జిల్లా బాలనగర్ వరకు దుందుభీ ఆధారంగా పంటలను సాగు చేస్తారు.అయితే దుందుభీ నదిలో ఇసుక తీయడం వల్ల బోరు బావులు డ్రై అయ్యి పంటలకు నీరు అందే అవకాశాలు లేవు.తెలకపల్లి మండలం నడిగడ్డ, రామగిరి గ్రామాల పరిధిలో అప్రకటితంగా ఇసుకను తరలిస్తున్నారు. నిర్మాణ రంగం కుదేలు కాకూడదనే సాకు చూపి కలెక్టర్‌తో పాటు మిగితా అధికారులు ఇసుక తరలింపుకు సహకరిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఇసుక తరలింపు ఆపి పంట పొలాలను ఆదుకోవాలని పలు పార్టీలు , రైతు సంఘాలు కోరు తున్నాయి.

ఇసుక తరలింపు నిలిపేయాలి

ఇసుక ఆధారంగా వందలాది మంది రైతులు సాగు చేసుకుంటూ.. జీవిస్తున్నారు. ఇసుక తరలిస్తే.. బోరు బావులు డ్రై అయ్యి నీరు నిల్వ ఉండదు. ప్రభుత్వం నిర్ణయం చేసిన దానికంటే అధికంగానే ఇసుకను తరలించారు.ఇకఇసుక తరలింపును అధికారులు నిలిపేసి రైతులను ఆదుకోవాలి.

ప్రభాకర్‌రెడ్డి, రైతు,నడిగడ్డ, తెలకపల్లి మండలం

మా దృష్టికి తీసుకవస్తే... చర్యలు తీసుకుంటాం.

డిపార్ట్‌మెంటకు చెందిన వారు రీచ్‌దగ్గర ఉంటూ అక్రంగా ఇసుక తరలించ కుండా చూస్తున్నారు.ఎంత లోతు ఇసుక తీయాలనేది మైనింగ్ వారు చూస్తారు.ముఖ్యంగా గ్రామంలో అతివేగంగా వాహనాలు పోకుండా చర్యలు తీసుకుంటాం.అక్రమాలు ఏమైన జరిగితే గ్రామ ప్రజలు మా దృష్టికి తీసుకవస్తే... చర్యలు తీసుకుంటాం.

రమేష్, ఎస్ఐ తెలకపల్లి నాగర్‌కర్నూల్ జిల్లా

మహనీయుల జయంతులను గ్రామ గ్రామాన జరుపుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య

నవతెలంగాణ-మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జడ్చర్ల మండల కేవీపీఎస్ నాగరాజు అధ్యక్షతన అంబేద్కర్ కళాభవన్ లో జరిగింది. మండల కార్యదర్శి నాగరాజు ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతులను గ్రామ గ్రామాన నిర్వహించాలని కోరారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య మాట్లాడుతూ ఏప్రిల్ 5 నుంచి 14 వరకు మహనీయుల జయంతి సందర్భంగా గ్రామాలలో కుల వివక్షత అంటరానితనంపై సర్వేలు నిర్వహించే. కుల వివక్షత కొనసాగుతున్న



గ్రామాలలో ప్రతిఘటన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మహనీయుల జయంతి సందర్భంగా దండలేసి దండం పెట్టడం కాకుండా పూలే అంబేద్కర్ ఆశయాల కోసం, ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. జిల్లాలో నేటికీ గ్రామాల్లో ఏదో ఒక రూపంలో కుల వివక్షత అంటరానితనం కొనసాగుతుందన్నారు., వాటిని రూపుమాపడానికి ప్రతి నెల నిర్వహించే సివిల్ రైట్స్ డే తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని అన్నారు. పూలే అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం మూడు నియోజకవర్గాలలో, అంటరానితం కొనసాగుతున్న గ్రామాలలో దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లా యంత్రాంగం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 జరిపేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవి, కేవీపీఎస్ మండల కార్యదర్శి నాగరాజు ,మండల నాయకులు సత్యం,నాగయ్య, రమేష్,నర్సింలు,పాండు తదితరులు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపేందుకు సన్న బియ్యం

- డీసీసీ ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి



నవతెలంగాణ- మహమ్మదాబాద్

రాష్ట్రం లో నిరు పేదల కడుపు నింపేందుకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని డిసిసి ఉపాధ్యక్షుడు మతం విష్ణువర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాజేందర్ రెడ్డి,సుంకిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ఎమ్ నారాయణ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో తాసిల్దార్ తిరుపతయ్య తో కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పేద ప్రజలకు సన్న బియ్యం అందించిన ఘనత ప్రభుత్వానికి దక్కింది అన్నారు. సంపన్నులు ఏ బియ్యం తింటే...నిరుపేదలు అవే తినాలని లక్ష్యంతో సీఎం సన్న బియ్యం పంపిణీ శ్రీకారం చుట్టారని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ అవార్డు గ్రహీత ఈ పవన్ కుమార్ ,బీసీ సెల్ అధ్యక్షుడు బాలముకుందం,అనంతయ్య గుప్తా, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





నవతెలంగాణ- మహబూబ్‌నగర్

రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్,జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలను విస్మరించిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్



నవతెలంగాణ- మిడ్జిల్

ఉపాధి కూలీల సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించి పని చేస్తున్నాయని, ఉపాధి కూలీల సమస్యలు పట్టించుకోకుంటే రాబోవు రోజుల్లో ఉపాధి కూలీలే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన బుద్ధి చెప్తారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలీస్ జగన్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాణిపేట, మున్ననూర్ గ్రామాలల్లో ఉపాధి హామీల జరుగుతున్న పనులను పరిశీలించారు.ఉపాధి కూలీల నుండి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పని ప్రదేశాలలో మంచినీరు,టెంటు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉపాధి కూలీలకు రోజు కూలి 600 రూ కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు.పెరిగిన నిత్యవసర ధరలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూలి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.సమష్యల పరిష్కరించకుంటే ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో మండల నాయకులు దుబ్బ జంగయ్య, ప్రసాద్, శంకరయ్య,జక్క శివకుమార్, విష్ణుమూర్తి ,మంజుల ,శివ లీల, చెన్నయ్య శ్రీశైలం బాలరాజు కృష్ణయ్య యాదయ్య ,కౌసల్య, పద్మమ్మ ,కృష్ణారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామ విద్యకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత

- టీజీపీడీ, పీఈటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దూమర్ల నిరంజన్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వ్యాయామ విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న దని టీజీపీడీ, పీఈటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దూమర్ల నిరంజన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ లైన్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజుల నుంచి ఉమ్మడి జిల్లాలోని వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు ఓరియేంటేషన్ తరగతులు నిర్వహించగా శుక్రవారం ముగిసింది. టీజీపీడీ, పీఈటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఇటీవలే నియామకమైన దూమర్ల నిరంజన్ ను ఉమ్మడి జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు ఘనంగా సత్కరించారు. పూల మాలలు, శాలువాలతో సన్మానం చేశారు. నిరంజన్ మాట్లాడుతూ వ్యాయామ విద్యకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. గత కొన్నేళ్ల నుంచి వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎదురుచూసిన ఉన్నతీకరణను చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి కలలు గన్న వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు పదోన్నతులు లభిం చినట్లు తెలిపారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు ఉన్నతీకరణ, పదోన్నతులు చేపట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ప్రతి ఉన్నత పాఠశాలకు క్రీడల కోసం రూ. 25వేలు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో టీజీపీడీ, పీఈటీ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నిరంజన్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణ, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి కృష్ణయ్య, నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మన్యం, నారాయణపేట జిల్లా అధ్యక్షులు రాకేశ్ ,గద్వాల జిల్లా అధ్యక్షులు శైలజ, ప్రతినిధులు మొగులాల్, ఆనంద కుమార్, మొయిన్, వినోద్, రవికుమార్ గౌడ్, శలకర్,రమాదేవి. అరుణ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల జీతాలు పెంచకుండా... ఎంపీల జీతాలు పెంచుకోవడం సిగ్గుచేటు.

నవ తెలంగాణ మహబూబ్ నగర్

దేశ సంపదకు సృష్టికి మూలమైన కార్మికులు,శ్రామికుల కనీస జీతభత్యాలు పెంచలేని అసమర్థత మోడీ ప్రభుత్వం ప్రజాధనంతో రాజ భోగాలు అనుభవించే ప్రధానమంత్రి మంత్రులు ఎంపీల జీతభత్యాలు ఇబ్బడి ముబ్బడిగా పెంచడం సిగ్గుచేటని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్ తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ మహబూబ్ నగర్ జిల్లా 12వ,మహాసభల మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కుట్ర పూరిత విధానాల ఫలితంగా దేశ కార్మిక వర్గం తీవ్రమైన శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. విజయ మాల్యా, నీరవ్ మోడీ లాంటి ఆర్థిక దోపిడీదారులకు రాయితీలు కల్పిస్తూ వారి అప్పులను మాఫీ చేస్తుందని వాపోయారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కోశాధికారి సత్యనారాయణరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా నేతలు పి.సురేష్,బాగీ కృష్ణ యాదవ్,కోటకదిర నరసింహ, ఆంజనేయులు,చెన్నయ్య, శ్రీనివాసులు,రంగయ్య, గోపాల్ నాయక్, దేవానంద్, ఏఐఎస్ఎఫ్‌రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు,బాలరాజ్,పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల అరెస్టు

నవ తెలంగాణ- బాలానగర్.

కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలాని వేయడాని వ్యతిరేకిస్తూ శుక్రవారం బీజేవైఎం బాలనగర్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్ పిలుపు నిచ్చిన సందర్భంగా బాలనగర్ మండలంలో బీజేవైఎం అధ్యక్షులు కుమార్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడానికి వెళ్లిన బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి భరత్ బిజెపి మండల కార్యదర్శి శ్రీను నాయక్ ఆర్యనాయక్ బూత్ అధ్యక్షులు రమేష్ నాయ యువ మోర్చా బీజేపీ నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారు. అనంతరం ఎస్సై లెనిన్ అరెస్టు చేసి సొంత పూచకపై విడుదల చేశారు.

దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ పిలుపునిచ్చారు. గురువారం రాత్రి దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నైజాం నవాబుకు వ్యతిరేకంగా విష్ణురు దేశముఖ ఆగడాలపై పోరాడిన వారిలో దొడ్డి కొమరయ్య ఒకరని గుర్తు చేశారు.ఆనాడు సాయుధ పోరాటం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగితే నేడు బీజేపీ పాలకులు చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు అన్నారు ఒకవైపు భారత స్వతంత్ర ఉద్యమం బ్రిటిష్ ప్రభుత్వం పైన పోరాడుతుంటే తెలంగాణ ప్రాంతంలో నైజాం నవాబ్ వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాటాలు చేశారన్నారు.కార్యక్రమంలో తాటికొండ రాములు, రాఘవేందర్ గౌడ్, అంబదాస్, జి శ్రీనివాస్, వీరప్ప, నరేందర్‌గౌడ్, సిరాజు, మహేందర్ పాల్గొన్నారు.

న్యాయవాదుల సంఘం సభ్యులకు సన్మానం

నవతెలంగాణ వనపర్తి

వనపర్తి న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన డి.కిరణ్ కుమార్, కోశాధికారి గుర్రం రాజు గౌడ్, కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్‌లను బీసీ పొలిటికల్ జె.ఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ శుక్రవారం జిల్లా కోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివిగౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, గుర్రం రాఘవేందర్ గౌడ్, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ- పెబ్బేరు

ఇటీవల పెబ్బేరు మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై యుగేంధర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా శుక్రవారం సీపీఐ(ఎం) మండల నాయకులు కలిసి శాలువా కప్పి స్వాగతం తెలిపారు. గంజాయి, విచ్చలవిడిగా మద్యానికి బానిసైన యువతపై తగు చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతలను కాపాడాలని ఎస్సైని కోరారు. ఈ కార్యక్రమములో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యండి ఖాజా, మాజీ ఎంపీటీసీ జి.బాలయ్య, నాయకులు ఆర్.భాస్కర్, దేవన్న, ఉషన్, మన్యం తదితరులు పాల్గొన్నారు.

దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ - వనపర్తి



వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండల కేంద్రం హనుమాన్ల గడ్డ రామ్‌నగర్ కాలనీలో గత కొంత కాలంగా ఏర్పడిన తాగునీటి సమస్యను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిష్కరించారు. ఇటీవల రామ్‌నగర్ కాలనీలో తాగు నీటికి ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే తన సొంత నిధులతో బోరుబావిని తవ్వించి అందుకు సంబంధించిన మోటర్, విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే బోరు బావిని ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కాలనీలో బోరుబావి తవ్వించి తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు మండల కేంద్ర ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యశీలరెడ్డి, శివన్న, శివాలు, కొంకి వెంకటేష్, గంట వెంకట్ రెడ్డి, కొంకలి కృష్ణయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ: ఎమ్మెల్యే

నవతెలంగాణ - ఆత్మకూరు

కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్.శ్రీహరి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలో రేషన్ షాపు నందు శుక్రవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేర్కొన్నారు. భారతదేశంలో పేదవాడికి సన్నబియ్యం ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్, నల్లగొండ శ్రీనివాసులు రహమతుల్లా, మొగలి గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తి భావం పెంపొందించుకోవాలి: ఎమ్మెల్యే

ఆత్మకూరు పట్టణంలో కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు శుక్రవారం ఉదయం మక్తల్ శాసనసభ్యులు డాక్టర్.వాకిటి శ్రీహరి దేవాలయంలోని వివిధ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావం పెంపకం నేర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా దేవాలయంలోని నూతన పంచముఖి ఆంజనేయ స్వామి, నాగదేవత సత్యనారాయణ స్వామి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వైష్ణవి సంఘం నాయకులు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ సెరిమోనీ

నవతెలంగాణ - వనపర్తి

నారాయణ ఇ-టెక్నో స్కూల్, వనపర్తిలో గ్రాడ్యుయేషన్ సెరిమోనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూకేజీ నుండి 5వ తరగతి వరకు దాదాపు 150 మంది విద్యార్థులు తమ తదుపరి తరగతులకు పదోన్నతి పొందారు. ఈ వేడుక విద్యార్థుల విజయాలు, ఉపాధ్యాయుల అంకితభావాన్ని ప్రతిబింబించేలా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏజీఎం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకుని, లక్ష్య సాధనలో ముందుకు సాగాలని సూచించారు. పోటీ ప్రపంచంలో నిలవాలంటే, నిరంతర అధ్యయనం, నైపుణ్యాల మెరుగుదల అవసరమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్. భగవంత్ రెడ్డి, ఏజీఎం వెంకట్ రెడ్డి విద్యార్థులకు ప్రోత్సాహకంగా మారారు. ఈ వేడుకలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇ-కిడ్స్, ఇ-చాంప్స్ కోఆర్డినేటర్లు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ) సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

డీఐజీని కలిసిన మాజీ ఏఎంసీ చైర్మన్

- అధికారులతో చర్చించిన వెంకటనారాయణ

నవతెలంగాణ - మదనాపురం

వనపర్తి జిల్లాలోని జూరాల ప్రాజెక్టు దగ్గర చెక్ పోస్ట్ ఏర్పాటు కొరకు చేపట్టిన భూమి పూజకు ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర డీఐజీ జితేందర్,ఐజీ రమేష్ రెడ్డి,ఎస్పీ గిరిధర్‌ని మదనాపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జన్ను వెంకటనారాయణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మదనాపురం మండలంలోని పలు అంశాలపై వివరించి మాట్లాడినట్లు వెంకట్ నారాయణ తెలిపారు.

వైభవంగా కస్తూర్బా గాంధీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

- హాజరైన పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండల కేంద్రంలో గల కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని అ పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ తెలిపారు.విద్యార్థినులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరిని అలరింపచేశారు. కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, పాండేశ్వర్ రెడ్డి, పెబ్బేరు మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,ఎంఈఓ జయరాములు,పెబ్బేరు పాఠశాల ప్రిన్సిపాల్ పద్మా, పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదు

- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ -వనపర్తి



ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ ఎప్పటికైనా తప్పదని ఉద్యోగ విరమణ అనంతరం వారి అనుభవాలను ప్రజాసేవకు అంకితమయ్యేలా చూడాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణం బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న శివారెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన శివారెడ్డి దంపతులను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుడు శివారెడ్డి గత 35 ఏళ్లుగా పరిచయమని, ఉద్యోగ విరమణ పొందిన తర్వాత ఆయన సేవలు ప్రజాసేవకు కేటాయించాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

5న నారాయణపేటలో టీయుసీఐ రాష్ట్ర మహాసభలు

నవ తెలంగాణ -వీపనగండ్ల

నారాయణపేటలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2 వ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రాజబాబు అన్నారు. మండల పరిధిలోని మండల పరిధిలోని కల్వరాల గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు మహా సభలకు సంబంధించిన పోస్టర్లను, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్రో ఫంక్షన్ హాల్ 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాసభకు టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం ,అరుణ్ కుమార్ నారాయణపేట అధ్యక్ష కార్యదర్శులు నర్సింలు ,కాశీనాథ్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మహాసభలో గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు మహాసభకు మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి కమతం మహేష్ నాయకులు లక్ష్మయ్య ,ఈశ్వరయ్య, ఎల్లమ్మ, గంగమ్మ బాలనాగమ్మ తదితరులు పాల్గొన్నారు

ఆకాష్‌కు కలెక్టర్ అభినంధనలు



నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మండలం శాఖాపూర్ గ్రామం ప్రగతి విద్యాలయం స్కూల్ విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచారు. వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రగతి విద్యాలయంలో చదువుతున్న ఈర్లదిన్నె ఆకాష్ అనే విద్యార్థి గురుకుల ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించారు. ఆకాష్ తన ప్రతిభతో ప్రగతి విద్యాలయం కీర్తిని ఆకాశాన్నంటించాడు. విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి ఆకాష్‌ను అభినందించారు. కలెక్టర్ కార్యాలయంలో ఆకాష్‌ను ఉన్నత చదువుల్లో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ప్రగతి విద్యాలయంలో ఇదే విధంగా మంచి ఫలితాలు రావాలని ఆయన కోరారు. ఆ తర్వాత ప్రగతి విద్యాలయం కరస్పాండెంట్ మోడల భీమ్ సాగర్ కలెక్టర్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భీంసాగర్, ప్రిన్సిపల్ రిజోబాబు, ఉపాధ్యాయురాలు అస్మత్ పాల్గొన్నారు.

సన్నబియ్యం రవాణా పంపిణీని వేగవంతం చేయాలి

- నూతన ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డులు) దరఖాస్తుల పరిశీలనను త్వరగా పూర్తిచేయాలి
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ -వనపర్తి

రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేశారని, దీన్ని గమనించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామన్నారు. సన్నబియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందన్నారు. రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సరఫరా రవాణాను వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి, సన్న బియ్యం రవాణాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా స్థాయిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తోన్న సన్నబియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా ప్రారంభించామని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్నబియ్యం పంపిణీ కారణంగా రేషన్ దుకాణాల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగిపోతున్నందున బియ్యం రవాణాను వేగవంతం చేయాలని, రేషన్ దుకాణాల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో ఉండాలని సూచించారు. సంచుల కొరత ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సన్నబియ్యం పంపిణీపై ప్రభుత్వ చిత్తశుద్ధి చాటేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాలకు వేగంగా సన్నబియ్యం పంపిణీ చేయాలని సూచించారు. సన్నబియ్యం రవాణాను, నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డీఎం జగన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- రైతు వేదికలో పిపిసి నిర్వాహకులకు అవగాహన
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



నవతెలంగాణ పెబ్బేరు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మడానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి గ్రామ రైతువేదికలో పిపిసిఎస్, ఐకెపి పీపీసీ నిర్వాహకులకు ధాన్యం కొనుగోలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మడానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.రైతుల కోసం కొనుగోలు కేంద్రంలో టెంట్,తాగునీరు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిరోజు తప్పక రిజిస్టర్ నిర్వహించాలని, రైతులు ధాన్యం తెచ్చినప్పుడు తేమ ఎంత ఉంది అనే విషయాలను అందులో రాయాలని సూచించారు. సన్న రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం సన్నాలకు రూ. 500 బోనస్ కల్పిస్తున్న నేపథ్యంలో ధాన్యాన్ని గుర్తించడంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ డిజిటల్ గ్రేయిన్ కాలిబర్ మీటర్ ను తీసుకొని ధాన్యాన్ని గుర్తించడం నేర్చుకోవాలని చెప్పారు. సన్న రకం వరి ధాన్యానికి, దొడ్డు రకానికి వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శిక్షణకు వచ్చిన పి పి సి నిర్వాహకులను కొందరిని పిలిచి వారికి ఇంత మేరా అర్థమైంది అనే విషయాన్ని పరీక్షించి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, జిల్లా సహకార అధికారి ప్రసాదరావు, తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో రవీంద్ర, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలతో వెట్టి చాకిరి చేయించొద్దు

- ఫిక్స్ డ్ వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలి
- సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, ఆంజనేయులు



నవతెలంగాణ -వనపర్తి

ఆశా కార్యకర్తలతో రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకోవద్దని, పనికి తగ్గ వేతనాలతో కూడిన ప్రతిఫలాన్ని కూడా అందజేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) వనపర్తి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఏప్రిల్ 4న సిఐటియు కార్యాలయంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బి ఇందిరా అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్ల రాజు పుట్ట ఆంజనేయులు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే సునీత మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం గత అనేక రోజులుగా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ఆశ వర్కర్లతో వ్యక్తి చాకిరి చేయించుకుంటుందని పనికి తగ్గ పారితోషకం ఇవ్వటం లేదని అదనపు పనులకు అదనపు పనితోషికం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టుకోవడం జరిగింది కానీ ఇప్పటివరకు ఫిక్స్ వేతనం నిర్ణయించకుండా కాలయాపన చేస్తుందని వారు విమర్శించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పిక్స్ వేతనం 18000 అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా అర్హులైన ఆశ వర్కర్లకు ఏం పోస్టులు ఇవ్వాలని పని భారం తగ్గించాలని అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి భాగ్య జిల్లా నాయకులు దేవమ్మ మంజుల శ్యామల లత చెన్నమ్మ కల్పన జ్యోతి ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



నూతన అవుట్ పోస్ట్ నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ - ఆత్మకూరు

నూతన బొట్ పోస్ట్ నిర్మాణానికి భూమి పూజ చేసిన డీజీపీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి అంగులతో జూరాల పోలీస్ బొట్ పోస్ట్ నూతన భవన నిర్మాణంను త్వందరలో పూర్తి చేసి ప్రజా సేవల నిమిత్తం అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని డా.జితేందర్, ఐపీఎస్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, తెలంగాణ తెలిపారు. జూరాల పోలీస్ బొట్ పోస్ట్ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం గౌరవ డీజీపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఏం.రమేష్, ఐపీఎస్., మల్టీ జోన్ -2 ఐజిపి వి.సత్యనారాయణ, ఐపీఎస్, జోగుళాంబ జోన్ -7 , డి.ఐ.జి ఎల్. ఎస్. చౌహాన్, ఐపీఎస్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ , గార్లతో కలిసి భూమి పూజ నిర్వహించి , శంకు స్థాపన శిల పలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా నిర్మించే జూరాల పోలీస్ బొట్ పోస్ట్ ప్రదేశంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గౌరవ డీజీపీ మాట్లాడుతూ అత్యాధునిక అంగులతో జూరాల పోలీస్ అవుట్ పోస్టు నూతన భవనాన్ని 1 కోటి 50 లక్షలతో నిర్మించడం జరుగుతుందని అందుకు సంబంధించి నేడు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరికీ పోలీస్ స్టేషన్ అందుబాటులో ఉండి పారదర్శకంగా సత్వర సేవలు అందించేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. అమరచింత మండలం జూరాల పోలీస్ అవుట్ పోస్ట్ నూతన నిర్మాణానికి శంకుస్థా పన చెయ్యడం అభినందనీయమన్నారు. అమరచి ంత మండల ప్రజల కల నెరవేర బోతుం దని, పోలీస్ అవుట్ పోస్ట్ వెళ్లాలంటే డ్యాం దగ్గరికి వెళ్ళవలసిన పరిస్థితి ఉండేది కానీ నేటితో ఆ సమస్యను పరిష్కరించడం మండల కేంద్రంలోని జూరాల పోలీస్ నిర్మాణంకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రజలకు అందుబాటులో పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు కావడం జరుగు తుందని తెలిపారు.

కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ ఆర్, గుర్నాథ్ రెడ్డి గారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐజి శ్రీ రమేష్ రెడ్డి ఐపీఎస్ గారు, మల్టీజోన్ -2 ఐజి, శ్రీ సత్యనా రాయణ ఐపీఎస్, , జోగులాంబ జోన్ డిఐజి, శ్రీ ఎల్ ఎస్ చౌహాన్ ఐపీఎస్, వనపర్తి ఎస్పీ, శ్రీ, రావుల గిరిధర్ ఐపీఎస్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారు వనపర్తి ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి గారు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ వైబి శ్రీనివాసరావు,. డిఈ, తులసీదాస్, ఏఈ, అనిల్ శాస్త్రి ఆత్మకూరు సిఐ, శివకుమార్, అమరచింత ఎస్సై, సురేష్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

సీఎం సహా నీది పేదలకు వరం లాంటిది

నవతెలంగాణ వీపనగండ్ల



సీఎం సహాయనిది పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి ఎస్ రవీందర్ రెడ్డి, బస్వరాజ్ గౌడ్, కుమ్మరి వెంకటస్వామి, వావిలాల మదన్ మోహన్ రావు, చిన్నపాగ మౌలాలి అన్నారు. వీపనగండ్ల, శివశంకర్ శెట్టి 15000 గడ్డమీది ఇందిరా 20000 తుంకుంట, క్యామ అరవింద్ గోవర్ధనగిరి సింగనమోని మహేష్ 26,500 గుంటి పిచ్చయ్య 45000 లవిశెట్టి లక్ష్మీ దేవమ్మ 7500 గ్రామాలలో బాధితులకు ఆరోగ్య వైద్య ఖర్చుల నిమిత్తం వారికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఆయా గ్రామాల కాంగ్రెస్‌నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ గ్రామ నాయకులు సంఘం వెంకటయ్య, భరత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కావలి మహేష్, గోపి, పల్స రామన్ గౌడ్ భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి సుధాకర్ రెడ్డి రాజయ్య కమ్మరి స్వామి, రామకృష్ణ నవీన్ గౌడ్ పాల్గొన్నారు .

ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

నవతెలంగాణ- ఆత్మకూర్



ఒక సీసీ కెమెరా 100 మందితో సమానమని మక్తల్ శాసన సభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు శుక్రవారం ఉదయం ఆయన అమర చింత మండలం మస్తిపురం గ్రామంలో 32 సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. సీసీ కెమెరాలు ప్రజల ఆస్తుల రక్షించడానికి, నేరల నియంత్రణకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి గారు ఈ ప్రాంతం వారు కావడం నియోజకవర్గంకే గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్, ఐ జి రమేష్ రెడ్డి ఐజి చౌహాన్ ,వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశం నాగరాజు గౌడ్, అరుణ్ కుమార్, మహేందర్రెడ్డి రహమతుల్లా ,తులసిరాజు, నల్గొండ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణకు కౌంటర్ ఏర్పాటు

- పేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



నవతెలంగాణ- పెబ్బేరు

రాజీవ్ యువ వికాసం పథ కానికి అర్హులైన వారి నుంచి నేరుగా దరఖాస్తులు స్వీకరించేందుకు ఎంపీ డీవో కార్యాలయంలో కౌంటర్ ఏర్పా టు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం పెబ్బేరు మండల కేంద్రంలోని ఎంపీ డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులు వేగంగా గ్రౌండ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన వారి నుంచి నేరుగా దరఖాస్తులు స్వీకరించేందుకు ఎంపీడీవో కార్యాలయంలో కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న ఇందిరమ్మ నమూనా గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ నెలాఖరులోపు నిర్మాణాన్ని పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ విభాగం డి ఈ విఠోబాకు సూచించారు.

ఇకనుంచి ప్రతి నెల నాణ్యమైన సన్న బియ్యం

పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. పెబ్బేరు మండల కేంద్రంలోని మూడవ నెంబర్ రేషన్ దుకాణాన్ని సందర్శించి, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రేషన్ దుకాణంలో ఉన్న స్టాక్ రిజిస్టర్, బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు.తహసిల్దార్ లక్ష్మి, ఎంపీడీవో రవీంద్ర, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. మంత్రి



నవతెలంగాణ - పాన్‌గల్

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఎక్సైజ్ ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు మండల పరిధిలోని, రేమద్దుల, కిష్టాపూర్ గోపులాపూర్ అన్నారం గ్రామాలలో శుక్రవారం రోజు సన్న బియ్యంను మంత్రి జూపల్లి కృష్ణారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఏ రాష్ట్రంలో కూడా కంపెనీ చేయడం లేదని, ఒక తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు, త్వరలో రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కేతపల్లి రవి వివిధ శాఖల అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

సాగునీరు విడుదల చేయాలని మంత్రికి వినతి



భీమకేఎల్ఐ చివరి చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావుకు గోప్లాపూర్ రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. పాన్‌గల్ మండలం పరిధిలోని గోపులాపూర్, కిష్టాపురం తెల్లరాళ్లపల్లి తండా చివరి ఆయకట్టు రైతులకు పంటలు చివరి దశకు ఉన్నాయన్నారు.సాగునీరు అందక పంటలు ఎండిపోయే స్థితిలో ఉన్నాయని రైతులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి స్పందిస్తూ సంబంధిత అధికా రులతో ఫోన్లో మాట్లాడి పంటలు ఎండిపోకుండా సాగునీరు వచ్చేందుకు కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. రేమద్దుల గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామ సీపీఐ(ఎం) నాయకులు మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు.

సన్న బియ్యం పంపిణీలో అవకతవకలు ఉండరాదు

- తహసీల్దార్ అబ్రహం లింకన్..



నవతెలంగాణ -మదనాపురం

రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందించే సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలని తహసీల్దార్ అబ్రహం లింకన్ రేషన్ డీలర్లకు సూచించారు. శుక్రవారం మదనా పురం మండలంలోని దుప్పల్లి గ్రామ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీని పరిశీలించి మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే సన్నబియ్యంను రేషన్ కార్డు లబ్దిదారులందరికి అందేలా చొరవ తీసుకోవాలన్నారు.ప్రభుత్వం ద్వారా అర్హులైన వారందరికీ త్వరలోనే రేషన్ కార్డులు వస్తాయని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లడించారు.అంతకుముందు ఉదయం సమయంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సూచన మేరకు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ కలిసి సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంబించినట్లు గ్రామ నాయకులు తెలిపారు.

వరి ధాన్యం కొనుగోలుపై అవగాహన

నవతెలంగాణ - వీపనగండ్ల



మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శుక్రవారం మండల మహిళా సమైక్య, వ్యవసాయ సిబ్బందికి,వరి ధాన్యం కొనుగోలు పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఏవో గోవింద నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాల్లో మహిళా సంఘం సిబ్బంది కొనుగోలు చేయాలని సూచించారు. తేమ 14 శాతం17 ఉండాలని, చెత్త, తాలు 1 శాతం చెడిపోయిన రంగు మారిన గింజలు5 శాతం తయారు కాని గింజలు 3 శాతం ఉండాలని వివరించారు దొడ్డు మరియు సన్న రకాలను విడిగా విడిగా ఏర్పాటు చేయాలని సూచించారు సన్న రకాలను ఏ విధంగా గుర్తించాలో వివరించారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి డాకేశ్వర్ గౌడ్, ఏపిఎం బిచ్చన్న ఏ ఈ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | ఏప్రిల్ 05, 2025 | www.navatelangana.com

ఉపాధి పనులను ప్రారంభించాలి

• సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

పెంట్లవెల్లి మండలంలోని మంచాలకట్ట, మాధవస్వామి నగర్ గ్రామాలలో ఉపాధి హామీ పనులను తక్షణమే ప్రారంభించాలని ఈశ్వర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంచాలకట్ట, మాధవస్వామి నగర్ గ్రామలలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ మండలంలోని మంచాలకట్ట, మాధవస్వామినగర్ గ్రామాలలో నేటికీ ఉపాధి హామీ పనులు ప్రారంభించకపోవడంతో వ్యవసాయ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పక్కనే కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతున్న గ్రామాలలో మిషన్ భగీరథ నీరు రాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మండలంలో ఉపాధి హామీ పనులు ప్రారంభమైన దగ్గర నాలుగు వారాల నుండి ఉపాధి హామీ కూలీలకు డబ్బులు రావడం లేదన్నారు. మండుటెండలో పనిచేసిన కూలీలకు డబ్బులు రాకుంటే ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ పనుల్లో ప్రారంభించి, పెండింగ్‌లో ఉన్న నాలుగు వారాల డబ్బులను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉపాధి హామీ కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హన్మంతు, గ్రామ ప్రజలు లక్ష్మి, వెంకటస్వామి, రమేష్, రజిత తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని రిటైర్మెంట్ ఆర్టీసీ కార్మికులు ధర్నా

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ఆర్టీసీ సంస్థలో సంస్థ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ వయసు రీత్యా పదవీ విరమణ పొందిన ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అచ్చంపేట డిపో కార్యాలయం ముందు టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిపో మేనేజర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శంకర్ నాయక్, రిటైర్మెంట్ కార్మికులు ఎంఆర్.రెడ్డి, పీవీ.చారి, ఎండి.హబీబ్, ఆర్.శంకర్, జంగమ్మ, విజయలక్ష్మి శ్రీశైలం బి.శేఖర్, కుదూస్ తదితరులు పాల్గొన్నారు.

విత్తన క్రిమిసంహారక, ఎరువుల డీలర్లకు అవగాహన

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

2025-26 సంవత్సరానికి సంసిద్ధత పై విత్తన క్రిమిసంహారక, ఎరువుల డీలర్లకు అవగాహన సదస్సు బిజినపల్లి రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్ణచంద్రారెడ్డి సహాయ వ్యవసాయ సంచాలకులు నాగర్‌కర్నూల్, నీతి మండల వ్యవసాయ అధికారి అవగాహన కల్పించారు.

నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలి

• జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్

నవతెలంగాణ-తెలకపల్లి

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని జిల్లా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి, రాంరెడ్డిపల్లి, చిన్న ముద్దనూరు, రాకొండ తదితర గ్రామాలలో పర్యటించి అనంతరం భవన కార్మికుల సంఘం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సూర్య శంకర్ గౌడ్, మేస్త్రీలు వెల్లి కంటి, లక్ష్మయ్య అతినారపు పర్వతాలు, చిట్టికొండ మల్లయ్య చిక్కుంద్ర అంజి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

విద్యార్థులలో చట్ట సంబంధిత అవగాహనను పెంపొందించడానికి, నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెంలోని వ్యవసాయ కళాశాలలో శుక్రవారం 'చట్ట అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా చట్ట సేవా సంస్థ, లీగల్ ఎయిడ్ సొసైటీ, ఐసిఫై లా స్కూల్, ఐఎఫ్‌హెచ్‌ఈ, హైద్రాబాద్, సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాన జిల్లా, సెషన్ న్యాయమూర్తి డి.రాజేష్ బాబు హాజరయ్యారు. అలాగే ప్రధాన సీనియర్ సివిల్ న్యాయమూర్తి జి.సబిత కూడా పాల్గొన్నారు. డా. సి.సుధాకర్, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, ఆర్ఏఆర్ఎస్ పాలెం కూడా హాజరయ్యారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల నుంచి డా. ఈ.సత్య నారాయణ, తదితర బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అచ్చంపేట ఎమ్మెల్యేకు కసిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ -కల్వకుర్తి

గుండె ఆపరేషన్ అనంతరం డిశ్చార్జి అయిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం హైదరాబాదులో పరామర్శించారు. ఓల్డ్ ఎమ్మెల్యే క్వాటర్స్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ఎమ్మెల్యే కసిరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి, కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, ఎమ్మెల్యే వంశీకృష్ణను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితితుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించాలని వారు సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎంఈఓ

నవతెలంగాణ- తెలకపల్లి

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య సాధ్యమని మండల విద్యాధికారి సి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో 5వ, 7వ తరగతులు పూర్తి చేయుచున్న విద్యార్థులకు మండల పరిసరాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ట్విన్నింగ్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులను తీసుకెళ్లి ఉన్నత పాఠశాలలో ఉన్న నాణ్యమైన విద్యా ప్రమాణాలను విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం సుధాకర్ రెడ్డి, ఇన్చార్జి హెచ్ఎంలు బుచ్చన్న, శ్రీలత, కేజీబీవీ ఎస్ఓ అసినా, ఎమ్మార్సీ సిబ్బంది వెంకటేష్, కాశీనాథ్, రేనయ్య, ఎల్ల గౌడ్, బాల నరసింహ, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ - వంగూరు

రైతులను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేశినేని పండితరావు అన్నారు.శుక్రవారం రైతులకు సంబంధించిన సబ్సిడీ స్ప్రింక్లర్ల సెట్లను 62 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇంతక ముందు 62మంది లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. మొట్ట 365 సెట్లకు ఇంకా 241 సెట్లు ఈనెల 8న పంపిణీ చేస్తామని అగ్రికల్చర్ ఆఫీసర్ మహేశ్వరి తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్, రంగారావు, పురుగుల యాదయ్య, గాఫూర్, జనార్ధన్, చంద్రయ్య, హరీష్ రెడ్డి, జయరాజురావు, మల్లేష్, గెలవయ్య, కాంగ్రెస్ శ్రేణులు రైతులు ఉన్నారు.

చికెన్ వ్యర్థాల వేలం పాట

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

అచ్చంపేట పట్టణంలోని చికెన్, మాంసం దుకాణాల నుంచి వ్యర్థాల సేకరణ కోసం శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వేలంపాట నిర్వహిం చారు. వేలం పాట ద్వారా మున్సిపాలిటీకి రూ.15 లక్షల ఆదాయం చేకూరింది. చికెన్, మాంసం వ్యర్థాల సేకరణ వేలం పాటలో ఐదు మంది టెండర్ దారులు పాల్గొన్నారు. వెంకటయ్య రూ.15 లక్షలకు వేలం పాటలో దక్కించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాసులు, కమిషనర్ యాదయ్య, కౌన్సిలర్ గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

'బీసీ కులాల ఐక్యతను చాటాలి'

మహబూబ్‌నగర్ డెస్క్ : మహత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి స్వచ్ఛందంగా బీసీలు వేలాదిగా తరలివచ్చి ఐక్యతను చాటాలని బీసీ సంఘం నాయ కులు గంగనమోని రాములు, బైకాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. బిజినపల్లి మండలంలోని మంగనూర్‌లో శుక్రవారం గ్రామంలోని బీసీ కుల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనెల 9న మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణలో ప్రతి గ్రామం నుంచి వెయ్యి మందికి తగ్గకుండా పాల్గొని బీసీల సత్తా చూపాలన్నారు. కార్యక్రమంలో సాగర సంఘం నాయకులు జి.శివసాగర్, సత్యశీల సాగర్, వేముల సత్యం, వేముల తిరుపతయ్య, మత్స్యకార సహకార సంఘం నాయకులు బోల కృష్ణయ్య, సిద్దుల శివ, మైనార్టీ సంఘం నాయకులు జహం గీర్, దళిత సంఘం నాయకులు బొట్క శేఖర్ లతో పాటు యాదవ, కురువ, రజక, నాయి బ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, శాలివాహన కుల సంఘాల నాయకులున్నారు.

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

• సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆజనేయులు



కల్వకుర్తి : గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ముకురాల గ్రామంలో స్థానిక సమస్యలపై సీపీఐ(ఎం) నాయకులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండూరు నుంచి మొకరాల మెయిన్ రోడ్డు కాలనీ పక్కన ఉన్న కల్వర్టు గుండా వర్షాకాలం వస్తే వర్షపు వరద నీరు సక్రమంగా వెళ్లలేక వర్షపు నీరు మొత్తం పక్కన ఉన్న ఎస్సీ కాలనీ ఇండ్లలోకి పారుతుందని ఆ నీటిలో పాములు, కప్పలు, తేళ్లు వస్తుంటాయని కాలనీవాసులు తెలిపారు. అంతేకాకుండా ఎక్కువ రోజులు వర్షాలు పడితే పక్కన ఉన్న పునాదులలోకి నీరు చేరుతుందని వర్షపు నీరుకు గోడలు నాని కూలిపోయే అవకాశం ఉన్నదని ఇట్టి కల్వర్టును గతంలో కాలనీలో ఇల్లు కట్టని రోజుల్లో కల్వర్టు నిర్మాణం చేశారన్నారు. ప్రస్తుతం కల్వర్టును తొలగించి ఇంకా కాలనీ పై భాగంలో కొత్తగా నిర్మించి నీరు పోలాలలోకి వెళ్లేటట్టుగా చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు, నాయకులు సి.బాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణయ్య, ముకురాల గ్రామ నాయకులు సిద్దయ్య, వెంకటయ్య గ్రామస్తులున్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ

వేగవంతం చేయాలి

• కలెక్టర్ బాదావత్ సంతోష్
• రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి
• వేసవి నేపథ్యంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖలు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాగర్‌కర్నూలు జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని అదనపు కలెక్టర్లు దేవ సహాయం, అమరేందర్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ అధికారులు, జిల్లా అధికారులతో ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం, తాగునీటిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని 400 నుంచి 500 స్క్వేర్ ఫీట్ లోపు ప్రభుత్వ సూచనలు కనుగుణంగా ఇల్లు నిర్మించుకునేందుకు జిల్లాలో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా జిల్లాలో 861 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరయ్యాయని, వారందరినీ ఇల్లు కట్టుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కాకుండా చూడాలని, అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లపై లబ్దిదారులను అవగాహన కల్పించాలని ఇండ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎవరైనా ఉన్నట్లయితే ఉన్నతాధికారల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అధికారుల నుంచి జిల్లా



లోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అన్ని వివరాలను పూర్తి స్థాయిలో అడిగి తెలుసుకొన్నారు. జిల్లాలో త్రాగునీటి సరఫరాకు ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వేసవికాలం యాక్షన్ ప్లాన్ ప్రకారం మున్సిపల్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఎంపీడీవోలు గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రజలకు తాగునీరు అందించుటకు సిద్ధంగా ఉండాలని సూచించారు. తాగునీరు సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి స్థానికంగా ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ద్వారా సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. రానున్న ఒకటి రెండు మాసాలలో వేసవి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పైపులైను, లీకేజీ, మరమ్మత్తు వంటి పనులు ఏవైనా ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నీటి వనరుల ప్రాజెక్టులలో తాగునీరు సరఫరాకు వీలుగా వాటర్ లెవల్స్ మెయింటైన్ చేయాలని, దీనికి సంబంధించి సమాచారం ఎప్పటికప్పుడు తనకు అందజేయాలని తెలిపారు. మిషన్ భగీరథ నిర్వహణకు సంబంధించి ఏవైనా పనులు చేపట్టాల్సి ఉంటే వెంటనే నివేదిక అందజేయాలని తెలిపారు. జిల్లాలో తాగునీటి సరఫరా లీకేజీలను ఎప్పటికప్పుడు అరికట్టేలా చర్యలు తీసుకోవాలని, నీటి వృధాను నివారించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులైన యువతీ, యువకుల కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం ద్వారా జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు, నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు సమర్పించాలని సూచించారు. రాజీవ్ యువ వికాస పథకానికి క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి అందరికి తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాలు, ప్రదేశాలలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలన్నారు. మండలస్థాయిలో సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు పూర్తి గైడ్ చేయుటకు సిబ్బంది నియమించాలని కలెక్టర్ సూచించారు.

'పది' తర్వాత భవిష్యత్తును ఎంచుకోవాలి

• డీఈఓ ఏ.రమేష్ కుమార్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

విద్యార్థులు పదో తరగతి తర్వాత జీవితాన్ని, భవిష్యత్తును, కెరీర్‌ను నిర్ణయిస్తుందని, ఒకవేళ ఇప్పుడు తప్పటడుగు వేస్తే జీవితాంతం సర్దుకుపోతూ గడపాల్సిందేనని, అందుకే ఇప్పుడు తీసుకునే నిర్ణయం తెలివైనదై ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా వార్షిక పరీక్షలు రాసిన పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పేర టీ-శాట్ ద్వారా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన బిజినపల్లి కేజీబీవీ నుంచి పదో తరగతి విద్యార్థులతో కలిసి వీక్షించారు. రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి యోగితా రాణా, విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి కోర్సుల వివరాలు తెలిపే విషయ నిపుణులు విద్యార్థులకు పదో తరగతి తర్వాత తీసుకోవలసిన ప్రణాళికలను వివరించారు. అనంతరం విద్యార్థులతో డీఈఓ మాట్లాడుతూ



విద్యార్థులు తమ ఆసక్తికి అనుగుణంగా కెరీర్‌ను ఎంపిక చేసుకునేదై ఉండాలని భవిష్యత్తును బంగారంగా తీర్చిదిద్దేదై ఉండాలని సూచించారు. విద్యార్థులు ఇప్పుడు తీసుకునే నిర్ణయాలే భవిష్యత్తును నిర్ణయిస్తాయని అందుకు తగు గుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. 10వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత చాలా ఎంపికలు అందుబాటులో ఉన్నాయని, సాధారణంగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంచుకుని తదనుగుణమైన నిర్దిష్ట సబ్జెక్టును ఇంటర్‌లో ఎంచుకోవాలన్నారు. అయితే ఇంటర్ ఒక్కటే కెరీర్ ఆప్షన్ కాదని, ఇంకా వృత్తి విద్యా కోర్సులు, సర్టిఫికేట్ కోర్సులు, ఎంట్రీ-లెవల్ ఉద్యోగాల కోసం డిప్లొమా కోర్సు, పాలిటెక్నిక్ లేదా ఐటీఐ (ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్)ని కూడా ఎంచుకోవచ్చని తెలిపారు. ఆ తర్వాత సొంతంగా వ్యాపారాలు కూడా ప్రారంభించవచ్చని పదో తరగతి తర్వాత ఏయే కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులు ఏదైనా సబ్జెక్టును ఎంచుకునే వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కెరీర్ కౌన్సెలర్‌ల నుంచి కూడా సహాయం పొందాలని సూచించారు.అనంతరం కేజీబీవీలో నిర్వహించిన విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో డీఈఓ పాల్గొని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, శోభారాణి, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, బిజినపల్లి ఎంఈఓ రఘునందన్ శర్మ, కేజీబీవీ ప్రత్యేక అధికారిని నాగలక్ష్మి, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్య తీసుకోవాలి

• కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించి వరినాట్లు వేసిన వారిపై చర్య తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. తాడూరు మండలం గోవిందయపల్లి గ్రామంలో దళితుల సమస్యలపై సర్వే నిర్వహించారు. సర్వేనెంబర్ 197లో 10కుంటలు భూమిని కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల స్మశాన వాటిక ఆక్రమించిన బోకురి బాలయ్య, సంకండ్ల వెంకటయ్య, బొంకూరి చిన్న పుల్లయ్య సర్వే నెంబర్ 197లో 10 గంటల భూమిని ఆ గ్రామానికి చెందిన విద్యాసాగర్ రావు దళితులకు స్మశాన వాటిక ఏర్పాటు చేశారన్నారు. కొంతమంది దళితులు స్మశానం బొందలు పెట్టుకున్నారు. కొందరు భూసాములు దళితులకు స్మశాన వాటిక 60 ఏండ్ల క్రితం దళితులకు కేటాయించారని తెలిపారు. చుట్టుపక్కల వారు కబ్జా చేసి వరి నాట్లు తీశారని, స్మశానకు దగ్గరికి దారి లేకుండా ఆక్రమించుకుంటున్నారని, ప్రభుత్వ చెరువు కాలువను ఆక్రమించుకొని దారి లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం 12:35 జీవో ప్రకారం ప్రతి దళిత పేటకు స్మశాన వాటిక 2 ఎకరాలు కేటాయించాలని ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదన్నారు. గ్రామంలో తాతల ముత్తాతల నుంచి ఆ భూమిలో బొందలు పెట్టుకుంటున్నారని, ఆ గ్రామానికి చెందిన కొంతమంది యాదవులు ఆ భూమిపై కన్నుపడి ఆ భూమిని చుట్టుపక్కల ఆక్రమించుకొని దళితులను ఆ భూమి దగ్గర కొనియకుండా రోడ్డు కబ్జా చేస్తూ ప్రభుత్వ కాలువలకు కబ్జా చేశారన్నారు. అధికారులు వెంటనే స్పందించి దళితుల స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయాలని స్మశాన వాటిక భూమిని కబ్జా చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జుట్టు రావు సామి, జంగయ్య, కృష్ణయ్య, లక్ష్మయ్య రాములు, ఆంజనేయులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

• విండో డైరెక్టర్ వి.రాజ మహేందర్ రెడ్డి





నవతెలంగాణ-తెలకపల్లి

పేద ప్రజలకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించడమే రాష్ట్ర ప్రభుత్వాలక్షమని అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని సింగిల్ విండో డైరెక్టర్ వి.రాజ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దాసుపల్లి గ్రామంలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జిల్లెల్ల రాజేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కుర్మయ్య, నరసింహారెడ్డి, పద్మమ్మ, రవీందర్ రెడ్డి, జంగి రెడ్డి పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని బిజినపల్లి మండలంలోని ఖానాపూర్, లట్టుపల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రభుత్వ చౌకధర దుకాణంలో ఉచిత సన్న బియ్యాన్ని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి సూచన మేరకు మాజీ ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మస్కూరి బంగారయ్య, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మూడవత్ గోవింద్ నాయక్ వివిధ గ్రామల మాజీ సర్పంచులు కావలి వెంకటయ్య, చందులాల్ నాయక్, పాండు నాయక్, కృష్ణా నాయక్, వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు హనుమంతు రెడ్డి, రామన్ గౌడ్, నవీన్ రెడ్డి, మలిశెట్టి వెంకట్ రెడ్డి, రామకృష్ణ, బోనమోని వెంకటయ్య, కావలి రాములు, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర గౌడ్, రామ్‌చందర్ వెంకటస్వామి, శ్రీనివాస్ యాదవ్, పూల్య నాయక్, యాదయ్య, మహేష్, రాజేష్ కుమార్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చారకొండ :మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీని జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్ ప్రారంభించారు.కార్యక్రమంలో మండల నాయకులు డేరంగుల నాగర్జున, ప్రభాకర్ రావు, యాదయ్య, రాజు, కృష్ణయ్య నిరంజన్, శ్రీనయ్య, వెంకటేష్, నిర్మలమ్మ లబ్దిదారులున్నారు.


వంగూరు : మండలంలోని కేంద్రంతోపాటు ఉప్పలపాడు గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీని శుక్రవారం కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు ప్రారంభించారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, రంగారావు, గఫూర్, జనార్ధన్, దశరథం, చంద్రయ్య, సైదులు, మల్లేష్, రవి, రాజు, డీలర్ల సంఘం అధ్యక్షులు తిరుపతిరెడ్డి, తహసీల్దార్ మురళీమోహన్, డిటి వెంకటరమణ ఉన్నారు.


మహబూబ్‌నగర్ డెస్క్ :కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు చౌటబెట్ల గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు, కాంగ్రెస్ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఊరుకొండ : మండలంలోని రాచాలపల్లి, మాదారం, గుడిగానిపల్లి, నర్సంపల్లి, ఊరుకొండపేట, బొమ్మరాసిపల్లి తదితర గ్రామాల్లోని చౌకధార దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీని చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఊర్కొండపేట ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య గ్రామ పెద్దలు శ్రీధర్ రెడ్డి, చెన్నయ్య, కోడెల శ్రీను, లక్ష్మారెడ్డి, కల్లు శ్రీనివాస్ రెడ్డి, మాడుగుల లక్ష్మయ్య నరేష్ యాదవ్, నవీన్, రాజు, కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని వెన్నచర్ల, నక్కలపల్లి, ముష్టిపల్లి, దేదినేనిపల్లి, జొన్నల బోగూడ, దేవుల్ తిర్మలాపూర్ గ్రామాలలోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ రవికుమార్, బద్య నాయక్, ధర్మేందర్, ఖాజా, సర్పంచులు వి.సత్యం, కుర్మయ్య, మాజీ ఎంపీటీసీలు డి.రవికుమార్, బద్య నాయక్, ఆది ధర్మేందర్, మద్దని కర్ణ యాదవ్, డి. బాలస్వామి, మండలం సీపీఐ సెక్రటరీ బొల్లెద్దుల శీను, ఉప సర్పంచులు మేకల మల్లేష్, వి.శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వి.బాలింగాచారి, బై రాముడు, జంగం పెద్దనాగరాజు, ఇమామ్ గౌడ్, జరుపటి రాజు, నరేంద్రచారి మారేడు, నారాయణ కృష్ణ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు డి.లక్ష్మీకాంతం, ఏ.నరసింహ, ఉప్పరి మోహన్, కొత్త రవీందర్ రెడ్డి, ఎండీ. నిరంజన్, వి.రాంప్రసాద్, బొల్లె ఈశ్వరయ్య, పసుపుల కుర్మయ్య, ఎండీ.ఖాజా, ఎం.తిరుపతయ్య, ఇరుగు దిండ్ల మల్లేష్, మారేడు నారాయణ వివిధ గ్రామాల రేషన్ డీలర్లు లబ్దిదారులున్నారు.











ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

మహబూబ్‌నగర్ డెస్క్ : బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఎంఆర్సీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. డీఈఓగా కే.లక్ష్మీనారాయణ, ఎంఈఓగా సి.గణేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలిగా పి.నందినితో పాటుగా పది మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు అకాడమిక్ మానిట రింగ్ అధికారి షంషోద్దీన్, మండల విద్యాశాఖ అధికారి పి.రఘునందన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.ప్రభాకర్, ఉపాధ్యాయురాళ్లు వి.అలేఖ్య, బి.రాధ, ఎంఆర్‌సి సిబ్బంది ఎం.బాలయ్య ప్రభాకర్ పాల్గొన్నారు.

చెరువులో పడి పాడి గేదె మృతి

ఊరుకొండ :మండల కేంద్రంలోని నల్లచెరువులో పాడి గేదె ప్రమాదవశత్తు పడి మృతి చెందిన సంఘటన గురు వారం రాత్రి చోటు చేసుకుంది. బాధిత పాడి రైతు గువ్వ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గువ్వ లక్ష్మయ్య పాడి గేదెలను మేత కోసం గ్రామ సమీపంలో గల నల్లచెరువు కట్ట వద్ద మేత మేపుతుండగా లక్ష రూపాయల విలువ చేసే పాడి గేదె ప్రమాదవశాత్తు చెరువులో పడి బురదలో కాళ్లు ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందిందనీ బాధిత రైతు తెలిపారు.

ఆలోచిద్దాం.. అభివృద్ధికి తోడుపడుదాం

• రామ్‌రెడ్డిపల్లి బండెల వంశీకృష్ణ రెడ్డి

ఊరుకొండ : కంచ గచ్చిబౌలికి సంబంధించిన స్థల వివాదంపై ఊరుకొండ మండలం రామ్‌రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండేల వంశీకృష్ణ రెడ్డి నవతెలంగాణతో మాట్లాడుతూ అందరం కలిసి ఆలోచిద్దాం.. అభివృద్ధికి తోడ్పాటును అందిద్దామనే నినాదాన్ని బహిర్గతం చేయాలని ధృఢ సంకల్పంతో ముందుకు నడుస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కంచ గచ్చిబౌలికి సంబంధించిన స్థల వివాదం మనకి తెలిసిందే.. కానీ ప్రస్తుతం పరిస్థితులలో నిరుద్యోగులకు, విద్యార్థులకు నూతన అవకాశాలు రావాలంటే కొత్త కొత్త పరిశ్రమలు పెద్ద ఎత్తున పెట్టుబడులతో రావాలి. అలా రావాలంటే సరైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉండాలి. ప్రస్తుతం పెట్టుబడుల విషయానికి వస్తే హైదరాబాద్ సరైన కంచుకోట పెట్టుబడులను ఆకర్షించుకునే కేంద్రం వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదే ఎందుకంటే అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం ఏ ప్రభుత్వానికి సాధ్యం కాదు.. ప్రస్తుతం ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటే ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయి. ఈ 400 వందల ఎకరాల వల్ల కొంచెం పర్యావరణానికి హాని కలిగిన కానీ దీని వెనుక కొన్ని లక్షల మందికి ఉపాధి దొరకడం కాయమన్నారు. ప్రస్తుతం ఉన్న కంపెనీలలో ఎక్కువ మొత్తంలో ఉత్తరాది ప్రాంతాలకు చెందినవారే ఉనారు. కనీసం రాబోయే తరంలో అయిన మన ప్రాంత బిడ్డలు ఐటీ రంగంలో మంచిస్థాయిలో ఉండే విధంగా కార్యాచరణ చేయాలని డిమాండ్ చేయాల్సింది పోయి పర్యావరణం మీద కపట ప్రేమ చూపడం దానిని రాజకీయం చేయడం, రాజకీయ లబ్ది పొందడం వంటివి చేయడం చాలా బాధాకరం. మీకే కనక ప్రకృతిపై ప్రేమ నిజంగా ఉంటే మీఫామ్ హౌస్ వంటి వాటిలో చెట్లు పెట్టండి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడండి. ఇలాంటివి మీరు చేయరు కానీ ఎక్కడ రాజకీయం చేయాలో ఎక్కడ అల్లర్లు సృష్టించాలో బాగా తెలుసు. కానీ మనకి ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతితో పాటు మన భవిష్యత్తు, అభివృద్ధి కూడా అవసరమే. అభివృద్ధి విషయంలో కొన్ని సార్లు ప్రకృతి మన అభివృద్ధికి త్యాగం చేస్తుంది. అందుకు.. మనంఅందరం కలుద్దాం మన పరిసర ప్రాంతాల్లో మొక్కలను పెంచుదాం. మనకు ఉన్న స్థలంలో వీలు అయినంత మొక్కలును నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం.. దీనినే మనదృష్టిలో పెట్టుకొని పే బ్యాక్ టు నేచర్ అని మనమే ప్రారంభిద్దాం..మన అందరం అభివృద్ధికి చేయి కలుపుదాం.

సమ్మె నోటీసు అందజేత



నవతెలంగాణ - నారాయణపేట

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ ఏప్రిల్ 19 తర్వాత ఎప్పుడైనా నిర వధిక సమ్మెకు వెళ్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ తెలిపారు. ఈ విషయమై శుక్రవారం నారాయణపేట జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సత్తయ్య కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 జులై నుంచి డిసెంబర్ వరకు 6 నెలల బకాయి వేతనాలను విడుదల చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు చేస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక శాఖకు చెక్కులు అందజేస్తూ డబ్బులు కేటాయించకుండా ద్వంద వైఖరితో దాగుడు మూతలు ఆడుతున్నదని విమర్శించారు. 2025 జనవరి నుంచి కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను అందజేస్తామని ప్రకటించారని అది నేటి వరకు మూడు నెలలు గడుస్తున్న అమలు కావట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ విధానం కార్మికులకు శాపంగా మారిందన్నారు. జీవో నెంబర్ 51 రద్దు చేయాలని కారోబార్ , బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక హోదా కల్పించాలని ,వారిని సహాయ దర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలని, రెండవ పీ ఆర్ సీ ని వర్తింప చేయాలని , కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లతో సమ్మెలోకి వెళ్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జరిగే ఈ సమ్మెలో నారాయణపేట జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులందరూ ఐక్యంగా సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పథకాలు..
సామాజిక అంశాలపై అవగాహన



నవతెలంగాణ - దామరగిద్ద

దామరగిద్దలో ఓఎంఐఎఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జోగినీ వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నిర్మూలన, మూఢనమ్మకాల, మహిళల హింస , ఆరోగ్య సమస్యలు , ఉపాధి తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు వ్యవస్థను నడిపిస్తున్నట్టు జిల్లా కోఆర్డినేటర్ హాజమ్మ తెలిపారు . బాల్య వివాహాలు ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల చాలా అనారోగ్య సమస్యల గురవుతారని, అలా కాకుండా వాళ్లు వారు మంచిగా చదువుకొని 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లి చేయాలని అన్నారు. 18 సంవత్సరాల్లోపున్న ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని, వారికి సరైన కౌన్సెలింగ్ ఇస్తామని అన్నారు. జోగినీ వ్యవస్థను రూపుమాపాలని ఒక ఆడపిల్లని అన్యాయంగా ఎల్లమ్మ, పోచమ్మ పోలేరమ్మలకు కట్టుపెట్టడం ఏంటని ఈ వ్యవస్థ చాలా పల్లెటూర్లలో కొనసాగుతుందన్నారు. మూఢనమ్మకాల పైన కూడా పెద్ద ఉద్యమించా లన్నారు. ఇంత టెక్నాలజీ కంప్యూటర్ యుగంలో కూడా మహిళలపై అక్కడ అక్కడ అత్యా చారాలు హింసలు జరుగుతూనే ఉన్నాయని, వీటికి మొబైల్లో ఎన్నో యాప్లు ఉన్నాయి.. వాటిని సరైన టైంలో ఉపయోగించుకొని వారికి సరైన బుద్ధి చెప్పడంలో మహిళలే ముందుండాలని అన్నారు. అలాగే తమ సంస్థ నుంచి (పీఎల్ వీ) ప్యారా లీగల్ వాలంటీర్ గా పని చేస్తున్నారన్నారు. వీరి ముఖ్య ఉద్దేశం గృహాలలో పొలాల్లో ఆస్తి పంపకాల్లో ఏవైనా కోర్టు సమస్యలు ఉంటే బయటికి చెప్పుకోలేకపోతుంటే తమ వాలంటీర్లకు చెప్తే వారు మీకు సహాయం చేస్తారు లేదా మీకు ప్రభుత్వం తరఫున ఉచిత సహజ సెంటర్ నెంబర్ 15100 కి కాల్ చేసిన కూడా మీ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ రవీంద్రనాథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీ. వెంకటప్ప, లక్ష్మణ్ , మండల కోఆర్డినేటర్ ఆశమ్మ వాలంటీర్ కృష్ణవేణి, సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

పథకాల పేరుతో మోసం

- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలిశ్రీనివాస్



నవతెలంగాణ - ధన్వాడ

పథకాలపేరుతో పేద ప్రజలను నిరంతరం మోసం చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 50 ఏండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ పేదల జీవి తాలను ఎందుకు మార్చలేదని ప్రశ్నించారు. కేవలం పథకాల పేరుతో ప్రజ లను మభ్యపెడుతూ అధికారం చెలాయిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల సొమ్ముతో పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పేరుతో బీజేపీ, కాంగ్రెస్ డ్రామా ఆడు తున్నాయని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, నల్లధనం తెచ్చి పేదల బ్యాంకు ఖాతాలో రూ. 15లక్షలు జమ చేస్తామన్న హామీపై బీజేపీ, మోడీ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. ప్రజా సమస్యల్ని, పేదల జీవి తాలను ఆగం చేస్తూ ఓటుబ్యాంకు రాజకీయాలు చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీ లను నమ్మవద్దని బహుజన ప్రజా నీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు ధాన పోల్ల రమేష్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జీ అశోక్, బీఎస్పీ నాయకులు గౌతం, రమేష్, అజయ్ పాల్గొన్నారు.

రథయాత్రను జయప్రదం చేయండి

- జేఏసీ, ధర్మసమాజ్ పార్టీ

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

నారాయణపేట జిల్లా ధర్మ సమాజ్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నర్వ మండల కేంద్రంలోని లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కరపత్రాలను విడుదల చేశారు. తెలంగాణ బీసీ, ఎస్సీ,ఎస్టీ రాజ్యాధికార సాధన జేఏసీ , ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రను ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజు పదివేల కార్లతో అదిలాబాదులో జరగబోయే సభకు నారాయణపేట జిల్లా నుంచి బీసీ, ఎస్సీ , ఎస్టీ నాయకులు, వివిధ కులసంఘాలు,విద్యార్థి సంఘాల నాయ కులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు డేవిడ్, ఈశ్వర్ మహా రాజ్, మల్లికార్జున్, బలిజవీరేష్, శ్యామ్,అశోక్ మహారాజ్, మన్యం మహారాజ్, సురేష్, లంబాడి అంజి, ఈశ్వర్, రమేష్, సుధాకర్, అరుణ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

- తహసీల్దార్, ఎంపీడీఓ, ఏఓ



క్రిష్ణా : ఐకేపీ వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బీ. వెంకటేష్, ఎంపీడీవో జానయ్య, ఏవో సుదర్శన్ గౌడ్ ఏపీఎం బస వరాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గుడెబల్లూర్, ముర హరదొడ్డి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని పారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2320, బీ గ్రేడ్ ధాన్యం రూ.2300 రేటును నిర్ణయించిందన్నారు. దీంతోపాటు రాష్ట్రప్రభుత్వం 500 చొప్పున బోనస్ ఇస్తుందని రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. రైతులు తీసుకు వచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి, రాకేష్, వీవోఏలు, గ్రామ సంఘం అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

రేషన్‌షాపులకు సన్నబియ్యం రవాణాను..
వేగవంతం చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- రూ.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా
- నూతన రేషన్‌కార్డు దరఖాస్తుల స్క్రూటీన్ని వేగవంతం చేయాలి
- వీ.సీలో సమీక్షించిన మంత్రి ఉత్తమ్, సీఎస్

నవతెలంగాణ - నారాయణపేట

రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి సన్నబియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రూ.40 పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు. రేషన్ షాపులకు సన్నబియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. రూ.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా సీ ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (ఎ ల్బీ) సంచిత్ గంగ్వార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనులను పరిశీలించిన కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని అప్పక్‌పల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో కూలీలు చేస్తున్న కమతాల పనులను చూసి, ఎన్ని రోజుల నుంచి పని చేస్తున్నారని, రోజుకు ఎంత కూలీ పడుతుందని కూలీలను అడిగి తెలుసుకున్నారు. రోజూ ఎన్ని గంటలకు పనికి వస్తున్నారని, ఎన్ని సార్లు హాజరు తీసుకుంటున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ ను అడిగారు. ఉదయం 7 గంటలకు వచ్చి మధ్యాహ్నం 12 వరకు పని చేస్తామని కూలీలు కలెక్టర్ కు తెలిపారు. ఉపాధి కూలీలకు ఏర్పాటు చేసిన టెంట్, నీటి వసతిని కలెక్టర్ చూశారు. గత ఏడాది ఎన్ని రోజులు ఉపాధి పనులు చేశారని అక్కడి కూలీలతో ఆరా తీశారు. అప్పక్ పల్లిలో దేవమ్మ అనే మహిళ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, గత ఫిబ్రవరి 21న సీఎం రేవంత్ రెడ్డి ఆ ఇంటి పనులకు శంకు స్థాపన చేశారు. శుక్రవారం కలెక్టర్ సీఎం శంకు స్థాపన చేసిన ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. గ్రామంలో మరో ఇద్దరు షమీ బేగం, ఆశాబేగంల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీ లించారు. షమీ బేగం ఇంటి నిర్మాణ ఇంకా బేస్ మెంట్ పూర్తి కాక పోగా, ఆశా బేగం ఇంటి నిర్మాణం బేస్ మెంట్ పూర్తి అయింది. ఆయా నిర్మాణ పనులను చూసిన కలెక్టర్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తే దశల వారీగా ఇంటి నిర్మాణానికి డబ్బు విడుదల అవుతుందని లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్, ఏపీవో, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



పాఠశాల తనిఖీ



నవతెలంగాణ - ధరూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంఈఓ రవీంద్రబాబు ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. అలాగే విద్యార్థుల ఆపార్‌ను జనరేట్ చేసి అన్ని కంప్లీట్ చేయాలని ప్రధానో పాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానం



నవతెలంగాణ - ధరూర్

మండలంలోని నీలహళ్లి గ్రామ సమీపంలో వెలసిన రామాలయంలో పెద్ద ఎత్తున జరగే సీతారాముల కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్‌ను నీలహళ్లి గ్రామ భక్తాదులు శుక్రవారం జిల్లా కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శ్రీరామనవమి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు, మండల నాయకులు మునెప్ప, ప్రేమ్ రాజ్, దేవాలయ భక్తాధులు రామాంజనేయులు, జంగిలప్ప తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకోవాలి

- ముస్లిం మైనారిటీ నాయకులు
- ఉట్కూర్‌లో భారీ ర్యాలీ, ధర్నా



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇటీవల ఏప్రిల్ 3న పార్లమెంట్లో వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడాన్ని నిరసిస్తూ ముస్లిం మైనారిటీ నాయకులు మండల కేంద్రంలో శుక్రవారం పంచ మసీదు నుంచి మెయిన్ రోడ్డు మీదుగా బస్టాండ్, తహసీల్దార్ కార్యాలయం వరకు ప్లకార్డులు చేత బూని ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకోవాలని తహసీల్దార్ చింతరవికి వినతి పత్రం అందజేశారు. అనంతరం (జె ఐ హెచ్) జమాతే ఇస్లామిక్ హింద్ మండల అధ్యక్షులు మన్సూర్ అలీ, ఎంఐఎం ఊట్కూర్ పట్టణ అధ్యక్షులు మమ్మద్ ఇస్మాయిల్, ఖాజీమ్ హుస్సేన్ అబ్దుల్ కలీక్, అబ్దుల్ , ఖయ్యూం మాట్లాడుతూ భారత రాజ్యాంగం భిన్నత్వంలో ఏకత్వం అదేవిధంగా పౌర సమాజానికి సమాన హక్కులు కల్పించిందన్నారు. తరతరాల నుంచి దేశవ్యాప్తంగా ముస్లిం మైనార్టీ ల కు ఆస్తులకు రక్షణగా ఉన్నభూముల ఆస్తులన్నింటినీ 8.72 లక్షల ఆస్తులపై ప్రత్యేకంగా గుర్తిస్తూ వక్ఫ్ చట్టం ఉన్నదని, ఇందులో అనేకమంది పేదలు, ఇతర వృత్తుల వారు ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తున్నదని, వీటన్నిటిని కార్పొరేట్లకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం చట్టాన్ని రద్దు చేసి కొత్త చట్టాన్ని తీసుకోవడం రావడంలో ఆంతర్యం ఉన్నదని ఆరోపించారు.ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా ఉందన్నారు. ముస్లిం మైనా ర్టీలను అణగదొక్కేందుకే ప్రత్యేక చట్టాలు తీసుకొని వస్తుందన్నారు. వ్యతిరేకించిన త్రిపుల్ తలాక్ వంటి చట్టాలు తీసుకొచ్చిందన్నారు. మైనార్టీలపై నిరంకుశంగా వ్యవహరించడం సరికాదన్నారు. పార్లమెంట్‌లో తీసుకొచ్చిన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి సలీమ్ నిరసనకు సంఘీ భావం తెలిపి మాట్లా డుతూ గత రెండు సంవత్సరాల క్రితం రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకొచ్చి ఢిల్లీ సరిహద్దుల్లో పంజాబ్ , హర్యానా, బీహార్, దేశవ్యాప్తంగా రైతుల పోరాటం వల్లనే మూడు నల్ల చట్టాలు వెనక్కి తీసుకొని రద్దు చేశారన్నారు. పార్లమెంటు సాక్షిగా మోడీ రైతులకు క్షమాపణ చెప్పారన్నారు. లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారని, నేటికీ ఆ విషయాలను పక్కనపెట్టి ముస్లింలపై ఇలాంటి వ్యతిరేక చట్టాలు బిల్లులు చేయడం సరైంది కాదన్నారు. భారత రాజ్యాంగా ద్వారా సంక్రమించిన హక్కులను కాపాడాలని దేశ వ్యాప్తంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఖాజీ అబ్దుల్ కలీక్, మాజీ ఉపసర్పంచ్‌లు ఖుర్షిద్ సాబ్, ఇబదుర్ రెహమాన్, మక్బూల్ అహ్మద్, స్థానిక మత పెద్దలు మక్తల్ ఇబ్రహీం సాబ్, అబ్దుల్ ఖా లిక్ హోటల్, మైనార్టీ యూత్ ప్రెసిడెంట్ సైపుల్లఖాన్, అబ్దుల్ రషీద్ , నవాజుల హక్ , టిప్పు వైస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ మడికి , టిప్పు వాయిస్ కోశాధికారి ,జమీర్ అలీ ముజీమి చాంది, రహీం జావిద్ బిజ్వార్‌లతో పాటు మైనార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ..
కమిషనర్ చైర్మన్‌గా సీతాదయాకర్

నవతెలంగాణ - ఆత్మకూరు



మాజీ శాసనసభ్యులు స్వర్గీయ కొత్తకోట దయాకర్ రెడ్డి సతీమణి సీతమ్మ తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్‌గా శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మాజీ శాసన సభ్యులుగా , మాజీ మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా విధులు నిర్వహించిన సీతాదయాకర్ తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం అభినందనీయమని అభిమానులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీతా దయా కర్‌కు ఆత్మకూరు మండల నాయకులు బాలకృష్ణారెడ్డి, ఎస్.టి.డి శ్రీనివాసులు, తిరుపతయ్య గౌడ్, గాలి పంపు శ్రీనివాసులులతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండలంలోని భూతప్పూర్ గ్రామ పంచాయతీ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బీ .గణేష్ కుమార్ , బీ.చంద్రకాంత్ గౌడ్ మాజీ ఎంపీపీ, మక్తల్ పట్టణ మాజీ ఉపసర్పంచ్ కట్ట సురేష్ కుమార్ గుప్తాలు ప్రారంభించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం విద్య, వైద్య రంగంలో వెనుకబడిన ప్రాంతం అన్నారు. నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేటట్లు నిరంతరం శ్రమిస్తూ ఎమ్మెల్యే సహకారంతో రామ్‌రెడ్డి లయన్స్ ఆస్పత్రి సౌజన్యంతో వాకిటి శ్రీహరన్న సేవాసమితి ఆధ్వర్యంలో మక్తల్ మండలం భూతప్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయ వంత మైందన్నారు. ఈ శిబిరంలో దాదాపుగా 80 మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 35మందికి పైగా కంటిలో పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్‌నగర్ రామ్ రెడ్డి లయన్స్ ఆస్పత్రికి ప్రత్యేక వాహనంలో తరలించినట్లు తెలిపారు. కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలో ప్రతి మండలంలో కంటి వైద్య శిబిరాలతో పాటు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు వైద్య సేవలను అందించడంలో ఎమ్మెల్యే సహకారం అందించడం పట్ల భూతప్పూర్ గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకో వాలని కోరారు. కంటి ఆపరేషన్‌తో పాటు ఉచితంగా మం దులు, అద్దాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరం

ఏర్పాటు చేసి విజయ వంతం చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరన్న సేవా సమితి బృం దాన్ని అభినందించారు. శిబిరానికి సహ కరించిన రామ్ రెడ్డిలయన్స్ వైద్య నిపుణులు ప్రమోద్, సత్యంగౌడ్, ఖజా, పంచాయతీ వర్కర్స్ , కాంగ్రెస్ నాయకులను అభి నంది ంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురుమన్న, రఘు పతి రెడ్డి, భీమ్ సేన్ రావు, చెన్నయ్య గౌడ్, శ్రీహరన్న సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్, నూరుద్దీన్, హుసముద్దీన్, బోయ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
శనివారం | ఏప్రిల్ 05, 2025 | www.navatelangana.com

సామాజిక న్యాయసాధన..
క్యాంపియన్‌ను జయప్రదం చేద్దాం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీ.వీ నరసింహ్మా



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఏప్రిల్ 6 నుంచి 14 వరకు తెలంగాణ రాష్ట్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే సామాజిక న్యాయసాధన క్యాంపియన్ జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీ.వీ నరసింహ్మా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సుంకులమ్మ మెట్టులో అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయూ సమాజంలో అన్ని రకాల దోపిడీ, అణచివేత వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడి వీటిని శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి పెట్టుబడిదారి సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించిన లక్ష్యంతో నిరంతరం పనిచే స్తున్నదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికవర్గ సమస్యలు పరిష్కరించకుండా కుల,మత ఉన్మాదాన్ని పెంచి కార్మికుల మధ్య ఒకే నా విద్వేష రాజకీయాల సృష్టిస్తున్నదని విమర్శించారు కార్మి కుల ఐక్యత కోసం సమాజంలో చేరుకున్న సామాజిక పోరాటాలకు అండగా జరిగే ఈ సామాజిక న్యాయసాధన క్యాంపియన్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 6న బీటి రణదీవె ఏప్రిల్ 10న విమల రాణ దివే 11న మహాత్మ జ్యోతిబాపూలే 14న అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్య క్షుడు ఉప్పేర్ నరసింహ కార్మికులు నరేష్, బాబాన్న, కృష్ణ రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేపు చేతిరాళ్ల పోటీలు

నవతెలంగాణ - గట్టు

శ్రీరామనవమిని పురస్కరించుకొని గట్టు మండల కేంద్రంలో ఈ నెల 6న (ఆదివారం) గండి ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ సహకారంతో మండలస్థాయి మూడు బండ్ల గిరాక పోటీలు ,సందరాళ్ళ పోటీలు నిర్వహి స్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహుమతి దాతలు గండి ఆంజనేయస్వామి దేవాలయం కమిటీ మూడు బండి గిరాక పోటీలు ఉదయం11-00 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమయం 5 నిమిషాలు మాత్రమే.పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ. 8016లు, రెండవ బహుమతిగా రూ. 6016లు, మూడవ బహుమతిగా రూ. 4016లు, నాల్గవ బహుమతిగా రూ. 2016లు అందజే యనున్నట్లు తెలిపారు.సందరాళ్ల పోటీలు మధ్యాహ్నం 3:00 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిగారూ. 6016 లు, రెండవ బహుమతిగా రూ. 4016లు,మూడో బహుమతి రూ. 3016 లు, నాల్గవ బహుమతి రూ. 2016లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.వివరాలకు ఫోన్ నంబర్స్ 99089 20081 9966236458 లను సంప్రదిం చాలని సూచిం చారు. మూడు బండ్ల గిరిక పోటీల్లో పాల్గొనే వారు 6న ఉదయం 9 గంటల వరకు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్‌కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. కురువ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 12 మండలాలలో మండలానికి ఒక్క గ్రామాన్ని మాత్రమే ఎంపిక చేయడమంటే స్థానిక ఎన్నికలలో మళ్లీ ఓట్లు దండుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందన్నారు. గద్వాల నియోజకవర్గంలో గద్వాల మండలంలోని నల్లదేవరపాడు (కుర్వపల్లి)-140, గట్టు మండలంలోని ఆరగిద్దకు 212, కేటీదొడ్డి - ఉమిత్యాల-109, ధరూర్ ఆల్వాలపాడు-165, మల్దకల్-నాగర్ దొడ్డి-188, మొత్తం 814 ఇండ్లు, అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ మండలం- గొందిమల్ల-82, ఉండవెల్లి-బస్వాపురం-27, మనోపాడు-చంద్రశేఖర్ నగర్-114, వడ్డేపల్లి-కోయిలదిన్నె-137, రాజోలి-తూర్పు గార్లపాడు-130, ఇటిక్యాల-గోపాలదిన్నె-110, అయిజ-కుటుకనూరు-120, మొత్తం 720 ఇండ్లను ఇలా మొత్తం జిల్లాలో 1534 ఇండ్లను మాత్రమే కేటాయించడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. జిల్లాలో 3 కేటగిరీలుగా విభజించి అందులో లెవల్ 1 భూమి ఉండి ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు సహాయం, మొత్తం దరఖాస్తు చేసుకున్నవారు 50,978, లెవల్ -2 ఎలాంటి భూమి లేకుండా ఉన్నవారు దరఖాస్తు చేసుకున్నవారు 18,670, లెవల్ -3 గుడిసెలు, షెడ్లలో ఉండేవారు దరఖాస్తు చేసుకున్నవారు 70,765 ఇలా మొత్తం గద్వాల జిల్లాలో దరఖాస్తు చేసుకున్నవారు 1,40,413కు 1534 ఇండ్లు మాత్రమే మంజూరు చేయడం దారుణమన్నారు. తక్షణమే దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దరఖాస్తుదారులతో కలిసి బీఆర్ఎస్ తరుపున పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ఉద్యోగులకు పదవీ వివరణ తప్పనిసరి

- మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్



నవతెలంగాణ - గట్టు

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ వివరణ తప్పనిసరి అని మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం గద్వాల్‌లో అనంత ఫంక్షన్ హాల్లో గట్టు మండల పంచాయతీరాజ్ గ్రామీణ నీటి సరఫరా ఇంజినీర్ బీ. కృష్ణయ్య పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని శాలువా, పూలమాలతో సన్మానించారు.తన విధి నిర్వహణలో ప్రజలకు 37 సంవత్సరాల సుదీర్ఘ సేవలందించిన కృష్ణయ్య సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ తర్వాత మీ అనుభవాన్ని సహ ఉద్యోగులకు ఇవ్వాలని కోరారు. అదే విధంగా మీ శేష జీవితం సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. గట్టు మండలంలో తను పనిచేసిన నాలుగు సంవత్సరాల కాలంలో మండల ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బంది లేకుండా సేవలందించిన కృష్ణయ్య సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీధర్ రెడ్డి , ఎంపీడీఓ చెన్నయ్య , ప్రీతం , గట్టు మండల మాజీ సర్పంచులు , ఎంపీటీసీలు , కృష్ణయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు పాదపూజ

నవ తెలంగాణ - ఊట్కూర్

నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలోని మొగ్దుంపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రులకు విద్యార్థులు పాద పూజ చేసే కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యా యులు శివరాజ్ మాట్లాడుతూ తల్లిదండ్రులను మించిన దైవం లేదు, తల్లి దండ్రులు సేవించడం ద్వారా మనకు పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థుల తల్లిదండ్రులు,, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సత్యమ్మ, ఉపాధ్యాయుల బృందం మహేష్, నర్మద, శ్రీదేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

జోగులాంబ గద్వాల : అలంపూర్ మున్సిపల్ పరిధిలో కొత్తగా మంజూరైన బార్ మంజూరుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఏ.విజయభాస్కర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల జిల్లా అల్లంపూర్ మునిసిపాలిటీకి ఒక (1)బార్ నోటిఫై చేయబడిందని, బార్ ఎక్సైజ్ టాక్స్ సంవత్సరానికి రూ.30 లక్షలు చెల్లించాలని, ఆసక్తి కలిగిన వ్యక్తులు దరఖాస్తు ఫారం-1 ఏ ద్వారా రూ. 1 లక్ష రూపాయలు (తిరిగి చెల్లిం చబడదు) దరఖాస్తు రుసుం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు దరఖాస్తు రుసుం చలానా లేదా గద్వాల జిల్లా ఎక్సైజ్ అధికారి పేరుపై చెల్లించిన డీ.డీ గానీ, లేటెస్ట్ 3- పాస్పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలు, దరఖాస్తుదారుని స్వీయ ధ్రువీకరణ ఆధార్‌కార్డు, లేదా పాన్ కార్డు జిరాక్స్ కాపీ జత చేసి ఈ నెల 4నుంచి 26వ తేదీ వరకు జిల్లా మద్య నిషేధ ఎక్సైజ్ అధికారి కార్యాలయం గద్వాలలో లేదా మద్య నిషేధ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం మహబూబ్ నగర్‌లో గాని, రాష్ట్ర ఎక్సైజ్ కార్యాలయం హైదరాబాద్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యాలయ పని దినాలు ఉదయం గం.10:30 నుంచి సాయంత్రం గంటల.5:00 వరకు సమర్పిం చాలని కోరారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ నెల 29న ఉదయం గం.11:00 లాటరీ పద్ధతిలో నూతన లైసెన్స్ దారుడిని ఎన్నుకుంటున్నట్లు తెలిపారు. వివరాలకు https://tgbcl. telangana.gov.in వెబ్సైట్లో లేదా జిల్లా మద్య నిషేధ ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో ఫోన్ నెంబర్- 8712658868 ను సంప్రదించాలని తెలిపారు.

బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయాన్ని..
భక్తులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల/ అలంపూర్

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు సౌకర్యవంతంగా, పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అలంపూర్‌లోని జోగులాంబ దేవస్థానం అభివృద్ధి కోసం కమిటీ సభ్యులతో కలిసి ఆలయ అభివృద్ధి పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలంపూర్ పరిధిలోని పలు ముఖ్య ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు ఆధునిక సౌకర్యాలతో పాటు పర్యాటకంగా అభి వృద్ధి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానానికి దిశానిర్దేశకంగా ఏర్పాటు చేసిన బోర్డులను ఇటిక్యాల క్రాస్ రోడ్,మనోపాడ్,అలంపూర్ క్రాస్ రోడ్, అలంపూర్ ఫ్లైఓవర్ వద్ద పరిశీలించారు.ఈ బోర్డులను మరింత ఆకర్షణీయంగా, సృజనాత్మకంగా పునః రూపకల్పన చేయాలన్నారు.హైదరాబాద్ నుంచి ఎర్రవల్లి, ఎర్రవల్లి నుంచి అలంపూర్ జాతీయ రహదారి మార్గంలో కీలక ప్రదేశాల్లో దిశానిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయా లన్నారు.ఈ ప్రదేశాల్లో ఆకర్షణీయంగా ల్యాండ్ స్కేపింగ్ చేయడంతో పాటు దేవస్థానం చరిత్రను ప్రతిబింబించే విధంగా ఉండాలని, స్పష్టమైన పెద్ద అక్షరాలతో సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.రహదారి మార్గాన్ని భక్తు లకు ప్రత్యేక అనుభూతిని కలిగించేలా తీర్చిది ద్దాలన్నారు. అలంపూర్ క్రాస్ రోడ్ వద్ద అండర్‌పాస్ ఫ్లైఓవర్‌ను పరిశీలించి, ఆలయ సంస్కృతి, చరిత్రను ప్రతిబింబించే చిత్రలేఖనాలు, పెయింటింగ్ పనులు చేపట్టాలని సూచి ంచారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ ఇతర సదుపాయాలు కల్పించేందుకు అక్కడే ఉన్న 20 ఎక రాల ప్రభుత్వ సీలింగ్ భూమిని పరిశీలించారు.రహదారి పక్కన అవెన్యూ ప్లాంటె షన్ చేవట్టాలని ఆర్ అండ్ బీ శాఖను ఆదేశి ంచారు. భవిష్యత్తులో ఈ స్థలాన్ని పర్యాటక సమాచారం కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు ప్లాంటేషన్, పారిశుద్ధ్యం, పబ్లిక్ టాయిలెట్లు వంటి సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని సూచించారు. అలంపూర్ రైల్వే గేట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆలయ అర్చ్‌ను పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాపనాశి ఆల యాన్ని సందర్శించి పూజ నిర్వహించారు. ఆలయ పరిస రాలను ఆకర్షణీ యంగా అభివృద్ధి చేసి, ప్రధాన కూడలిలో దిశానిర్దేశక బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. సంగమేశ్వర ఆలయాన్ని సందర్శించి, పచ్చదనం పెంపుదల, పారిశుధ్యానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఆలయానికి వెళ్లే రహదారి అభివృద్ధి చేయ డంతో పాటు, పచ్చదన సంరక్షణ కోసం నీటి సరఫరా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ ఏర్పాట్లకు అనుకూలంగా ఉండే స్థలాన్ని పరిశీలించారు. జోగులాంబబాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం ప్రవేశద్వారాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిది ద్దేందుకు పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం అందించేందుకు ఆలయ పరిస రాలను పరిశుభ్రంగా ఉంచాలని, పార్కింగ్ ప్రదేశాన్ని చక్కగా నిర్వహించి క్రమంగా శుభ్రపరచాలని అధికారులకు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, దేవాలయ చైర్మన్ నాగేశ్వర్, దేవదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు, ఆర్కిటెక్టు సూర్య నారాయణ మూర్తి, శ్రీలేఖ,కేంద్ర పురావస్తు శాఖ అధికారి రోహిణి పాండే, ఏడీ ఆర్కియాలజీ నాగలక్ష్మి, ఈ.ఓ పురేందర్, డీపీఓ నాగేంద్రం, తహసీల్దార్లు ప్రభాకర్,మంజుల, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు,ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బీ ఈ.ఈ.కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణానికి భూమిపూజ

- ఎమ్మెల్యే , రాష్ట్ర డీజీపీ



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్లే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , రాష్ట్ర డీజీపీ జితేందర్ , పోలీస్ శాఖ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, రాష్ట్రస్థాయి పోలీస్ అధికారులు, ఎస్పీ టీ. శ్రీనివాసరావు భూమిపూజ చేశారు. అంతకుముందు ఈ రాష్ట్ర డీజీపీ, పోలీస్ శాఖహౌసింగ్ చైర్మన్ , మాజీ ఎమ్మెల్యేకు గద్వాల ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర డీజీపీ మాట్లాడుతూ ధరూర్ మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చిన పోలీస్ స్టేషన్ అందుబాటులో ఉండే విధంగా ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం చేసే విధంగా పోలీస్ శాఖ తరపున కృషి చేయడం జరుగుతుందన్నారు.పోలీస్ స్టేషన్ అన్ని రకాల హంగులతో త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి ప్రజలకి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరూర్ మండల ప్రజల 30 ఏళ్ల కల ధరూర్ మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ ఉండాలని, ప్రజలకు సమస్యలు ఏర్పడినప్పుడు పోలీస్ స్టేషన్ వెళ్లాలంటే డ్యాం దగ్గరికి వెళ్ళవలసిన పరిస్థితి ఉండేదని, నేటితో ఆ సమస్యను పరిష్కరించడం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నిర్మాణంకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రజలకు అందుబాటులో పోలీస్ స్టేషన్ ఏర్పాటు కావడం జరుగుతుందని తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో గద్వాలటౌన్ జనాభా పెరగ డంతో గద్వాల టౌన్‌లో రెండు పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని,

అదేవిధంగా సీ.ఐ కార్యాలయం అగ్రిగేట్స్ చేయాలని, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కూడా నిర్మాణం చేయాలని కోరారు.కేటీదొడ్డి మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్‌తో పాటు పోలీస్ క్వార్టర్స్‌ను త్వరగా మంజూరు చేసి త్వరగా ఏర్పాటు చేయాలని డీజీపీని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ , జిల్లా గ్రంథా లయ మాజీచైర్మన్ జంబురామన్ గౌడు, మాజీ జెడ్పీ టీసీ రాజశేఖర్ , మాజీ ఆలయం కమిటీ చైర్మన్ వెంకట్రామరెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి , వెంక టేశ్వర్‌రెడ్డి, ఉరుకుందు , నవీన్ రెడ్డి, డీ.వై రా మన్న, చంద్ర శేఖర్ , భీంరెడ్డి, శ్రీరాములు, వెంకన్నగౌడ్, మల్లికార్జున్‌రెడ్డి, టీచర్ గోవిందు, మల్లేష్‌గౌడ్, తిమ్మప్ప, పోలీస్ శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సీనియర్ న్యాయవాదులకు సన్మానం



నవ తెలంగాణ-అలంపూర్

అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టు నందు బార్ సోసియేషన్ అధ్యక్షులు గవ్వల శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం సీనియర్ న్యాయవాదులు నారాయణారెడ్డి, శ్రీధర్ రెడ్డిలను శాలువా, పూలమాలలతో సన్మానించారు. అనంతరం నూతనంగా ఏర్పడిన బార్ అసోసియేషన్ సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగరాజు యాదవ్, సురేష్ కుమార్, తిమ్మారెడ్డి, రాజేశ్వరి, మధు, నరసింహ, యాకూబ్, ఆంజనేయులు, కిషన్ రావు, వెంకటేష్ పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కురువపల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కురువపల్లయ్య డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు ఇచ్చిన తర్వాతనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని, సన్న బియ్యంపేరుతో ఫోటోలకు ఫోజులు తప్పా ఇచ్చిన హామీలను అమలు చేయని చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం అని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య అన్నారు. శుక్రవారం అయిజ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంతవరకు ఒక్క రేషన్ కార్డు కూడా జారీ చేయలేని చేతకానికి కాంగ్రెస్ ప్రభుత్వం, సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని మాట్లాడడం విడ్డూరంగా ఉందని, రేషన్ కార్డులు ఇవ్వలేదు.. బియ్యం ఎట్లా ఇస్తారని ప్రశ్నించారు. ప్రజా పాలన అని నాలుగు సార్లు ప్రజల్ని ముప్పు తిప్పలు పెట్టి కాగితాల మీద సంతకాలు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం, పింఛన్ ఇస్తాం, రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఒకటి కూడా నెరవేర్చని చేతగాని ప్రభుత్వం అన్నారు. ఆరు గ్యారెంటీలలో అర గ్యారంటీ కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. 420 హామీలను గాలికి వదిలేసి కేవలం ఫోటోలకు ఫోజులిస్తూ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. మార్చి 31 లోపు రైతు భరోసా మొత్తం ఎస్తా అని మాట తప్పిన సీఎం తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ రూ.2 లక్షల లోపు వచ్చిన 100 రోజులనే చేస్తానని. రైతుల నెత్తిమీద గుండు సున్నా పెట్టారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 450 పైగా రైతులు ఆత్మహత్య చేసుకుంటా ఉంటే ఒక్క రైతు కుటుం బాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు పలకరించే పరిస్థితి లేకపోవడం దుర్మార్గం అని అన్నారు. ఈ రాష్ట్రంలో అన్ని వర్గాల పైన ముక్కుమూడిగా దాడీ చేస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే రాష్ట్రంలో అది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఇందిరమ్మ రాజ్యమని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రంలో రాబందుల పాలన కొనసాగిస్తున్నారన్నారు. విద్యార్థులను అరగోసలు పెట్టిస్తూ రైతల నెత్తి పైన ఉరితాళ్లు బిగిస్తా ఉన్నారన్నారు. చివరికి విద్యార్థులు , బడుగు , బలహీన వర్గాలు చదువుకునే విశ్వవిద్యాలయలలో కూడా భూమిని కబ్జా చేయడానికి కన్నేసి ఇవాళ రావణ కాష్టంగా మారుస్తున్నవారు ఎవరన్నా ఉన్నారంటే రాష్ట్రంలో అది ముఖ్యమంత్రేనని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లకు రూ.లక్ష 116 లతోపాటు తులం బంగారు ఇస్తామని మోసం చేసి మహిళలను నిట్ట నిలువున ముంచినది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. తక్షణమే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టౌన్ మాజీ ప్రెసిడెంట్ కుర్వవీరేష్, చక్రవర్ధన్ రెడ్డి, దర్గా వీరేష్, రాజు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

- దిక్కుతోచని స్థితిలో విద్యార్థులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు



నవతెలంగాణ - గట్టు

విద్యలోని వెనకబడిన మండలం అంటే మొట్ట మొదటిసారిగా గుర్తుకొచ్చేది గట్టు మండలం ఆసియా ఖండంలోని విద్యలోన వెనుకబడిన మండలం అది ఏదంటే గట్టు మండలం అని ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు ప్రతి ఒక్కరూ చెప్పుకునే మాట. రాష్ట్ర ప్రభుత్వం గత నెల నుంచి వేసవికాలం దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎండలు ఎక్కువగా ఉండడంతో ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యా హ్నం 12:30 గంటల వరకు పాఠశాలలను కొనసాగిస్తున్నారు. శుక్రవారం నవతెలంగాణ మండలంలోని మల్లంపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శి ంచగా పలు ఆసక్తికర విషయాలు వెలుగు లోకి వచ్చాయి. గట్టు మండలంలోని మల్లంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఉదయం 8 గంటలకు రావాల్సిన ఉపాధ్యాయురాలు 9:30 గం టలు కావస్తున్నా రాలేదు. మల్లంపల్లి గ్రామ ప్రాథ మిక పాఠశాల ఒకటో తరగతి నుంచి ఐదవ తరగతి వరకు కొనసాగిస్తున్నారు. పాఠశాలలోని దాదాపు 30 మంది పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తునా న్నారు. పాఠశాలకు ఉపాధ్యాయురాలు 9:30గంటలైన ఉపాధ్యా యురాలు రాకపోవడంతో అక్కడున్న విద్యార్థులను అడగగా ఉపాధ్యాయురాలు రావడంలేదని తెలిపారు. ఇది ఇలా ఉండగా గట్టు మండలం విద్య ఎలా ముందుకు సాగుతుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో ఇదే పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలలకు రాకపోతే గట్టు మండలం విద్యలో వెనుకబడడానికి ఒక కారణమని కూడా చెప్పుకోవచ్చు. పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌తో పాటు మండల విద్యాధికారి పాఠశాలలో తనిఖీ చేస్తున్నారో లేదో తెలియని పరిస్థితి. జిల్లా అధికారులు గట్టు మండలంపై విద్య పైన దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌కి ఫోన్ చేయగా ఫోన్ అందుబాటులో లేదని సమాధానం వస్తుంది. జిల్లా అధికారులు స్పందించి ఉపాధ్యాయులు సమయపాలన పాటించే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సన్నబియ్యం పంపిణీ



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలో జోగులమ్మ గద్వాల జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్, గట్టు గౌస్, మాజీ ఎంపీటీసీ, గట్టు ఎస్.కృష్ణ, బాషాలతో కలిసి సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరేష్, హన్మంతు, సుందరాజు, కృష్ణయ్య గౌడ్, హంపన్న, నర్సింహులు, రామన్ గౌడ్, జయ, నర్సింహులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
ఉమ్మడి మహబూబ్‌నగర్
శనివారం | ఏప్రిల్ 05.2025 | www.navatelangana.com

రైతుల సహకారానికి కృషి: ఎమ్మెల్యే

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి పట్టణంలోని ప్రాథమిక సహకార పరపతి సంఘం నందు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల అభివృద్ధికి కృషి చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు. ఇట్టి కొనుగోలు కేంద్రాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పరమేష్ తులసి రాజు నల్లగొండ శ్రీనివాసులు గంగాధర్ గౌడ్, కిసాన్ సెల్ నాయకులు వినయ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



వర్గీకరణ చేసిన రేవంత్‌ను తిట్టడం..?

- మోడీని చంద్రబాబును పొగడడం
- ఇదేనా మందకృష్ణ రాజకీయ నీతి
- కళ్లకు కాషాయం కమ్ముకున్న మంద
- ఉద్యమం నీ ఒక్కడి వల్లనే విజయవంతం కాలేదు
- ప్రతి మాదిగ ఎంఆర్‌పీఎస్ కోసం ఉద్యమించారు
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఎంఆర్‌పీఎస్ పౌండర్ దేవని సతీష్‌మాదిగ



1996 మార్చి 2న హైదరాబాద్ నడిబొడ్డున నిజాం కాలేజ్ గ్రౌండ్‌లో లక్షలాది మంది మాదిగలతో భారీ బహిరంగ సభ నిర్వహించి మాదిగ హక్కుల దండోరా వేశారు.వర్గీకరణ ఉద్యమానికి 40 దశబ్దాల చరిత్ర ఉన్నది. మొదట శ్రీమతి సదాలక్ష్మి మాజీ మంత్రి ఆది జాంబవ అరుంధతీయ బందు సేవ మండలి పేరుతో రిజర్వేషన్ ను ఏబీసీడీ గ్రూపులుగా వర్గీకరించాలని ఆందోళన చేశారు.అయనే కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఎంఆర్‌పీఎస్ పౌండర్ దేవని సతీష్‌మాదిగ.ఆయన నవతెలంగాణ ముఖాముఖీ .

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవతెలంగాణ : ఎస్సీ వర్గీకరణ ఉద్యమ తీరుతెన్నులపై మీ అభిప్రాయం ?

సతీష్: వర్గీకరణ ఉద్యమానికి 40 దశబ్దాల చరిత్ర ఉన్నది. మొదట శ్రీమతి సదాలక్ష్మి మాజీ మంత్రి ఆది జాంబవ అరుంధతీయ బందు సేవ మండలి పేరుతో రిజర్వేషన్ ను ఏబీసీడీ గ్రూపులుగా వర్గీకరించాలని ఆందోళన చేశారు. తర్వాత 1994 జులై 7న మంద కృష్ణ మాదిగ న్యాయకత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమం ప్రారంభించి పేరు ప్రక్కన మాదిగ అని పెట్టుకొని ఆత్మ గౌరవ పోరాటానికి శ్రీకారం చుట్టినారు. 1996 మార్చి 2న హైదరాబాద్ నడిబొడ్డున నిజాం కాలేజ్ గ్రౌండ్‌లో లక్షలాది మంది మాదిగలతో భారీ బహిరంగ సభ నిర్వహించి మాదిగ హక్కుల దండోరా వేశారు. అప్పటి చంద్రబాబు ప్రభుత్వం జస్టిస్ రామచంద్రరాజు కమిషన్‌ను నియమించింది.

నవ తెలంగాణ : ఉద్యమ విజయాలపై విశ్లేషన ?

సతీష్: 1997 లో చంద్రబాబు ప్రభుత్వం జస్టిస్ రామచందర్ రాజు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా షెడ్యూల్ లోని 59 కులాలను 4 గ్రూపులుగా విభజిస్తూ జి ఓ ఇచ్చింది. కులాలను 4 గ్రూపులుగా విభజన చేస్తున్నామని జాతీయ కమిషన్ ను సంప్రదించకుండా వర్గీకరణ జిఓఇచ్చారని, హైకోర్ట్ జిఓ ను కొట్టివేసింది. సి.యం.చంద్రబాబు నాయుడు సొంత గ్రామం చిత్తూరు జిల్లా, నారవారిపల్లి నుండి హైదరాబాద్ వరకు 1100 కి.మీ. పాదయాత్ర చేస్తూ ముగింపు హైదరాబాద్ దగ్గరికి వచ్చిన వెంబడే 1999 నవంబర్లో వర్గీకరణ కు ఆర్డినేన్స్ ఇచ్చింది. 2000, ఏప్రిల్ 20న వర్గీకరణకు ఆర్డినెన్స్‌ను అసెంబ్లీ ఆమోధించింది. హైకోర్టు ఆర్డినెన్స్‌ను అమోదించింది. మాదిగలు వర్గీకరణ ఉద్యమాన్ని ఆపేశారు. ఇతర కులాల హక్కుల కొరకు మందకష్ణ పోరాటం మొదలు పెట్టాడు.2000 సంవత్సరం నుండి 2004 వరకు వర్గీకరణ ఏబీసీడీ లుగా విద్య, ఉద్యోగ రంగాలలో అమలు జరిగింది. ఈ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను మీద చిన్నయ్య సుప్రీం కోర్టులో అప్పీల్ చేయడం జరిగింది. 5 గురి ధర్మాసనం 2004 నవంబర్ 5న వర్గీకరణ మీద సుప్రీం కోర్టు 5 గురి ధర్మనసం తీర్పు ఇచ్చింది. చెబుతూ ఈ కులాలను విభజించటానికి విలులేదు ఎందుకంటే వీరు హెూమోజినియస్ (ఒకే విధంగా అంటరాని తనానికి చెందినవారు వీరు. మొత్తం ఒకే కుటుంబంకు చెందినవారు) ఆర్టికల్ 341 ప్రకారం వర్గీకరణ చేయటానికి విలులేదు. ముఖ్యంగా క్లాజ్ 14 కు వ్యతిరేకంగా అని చెబుతూ తీర్పునిస్తూ పార్లమెంట్ లో వర్గీకరణకు చట్టం చేసుకునే అధికారం ఉన్నదని చెప్పింది. 2005లో అసెంబ్లీలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్గీకరణ బిల్లును ఆమోదిస్తూ కేంద్రానికి పంపించింది.2006 2007 లో కేంద్ర ప్రభుత్వం ఉషామేహరా కమిషన్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారిచేసింది. ఈ కమిషన్ 2009 దాక దేశ మంతటా అన్ని రాష్ట్రాలు పర్యటించి కులాల అభిప్రాయం తీసుకున్నది. చివరికి వర్గీకరణ సభబే ఆర్టికల్ 341 ను సవరిస్తూ పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టి షెడ్యూల్ కులాలు వర్గీకరణ చేయవచ్చు అని రిపోర్ట్ తయారు చేసి 2012 లో పార్లమెంటుకు అందించింది.



నవతెలంగాణ : నాయకత్వ మార్పులు ఎలా జరిగాయి ?

సతీష్ :1996 లో మొదటి రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీలు ఏర్పాటు జరిగాయి. మొదటి అధ్యక్షులు మంద కష్ణ మాదిగ. ఈ కమిటీ 2000 వరకు కొనసాగింది వర్గీకరణ సాధించింది. ఈ రాష్ట్ర కమిటీ రద్దు చేస్తూ అణగారిన కులాల ఐక్య వేదిక నాయకులుగా మొదటి కమిటీ వారిని నియమిస్తూ, 2వ రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులుగా మంద కష్ణ మాదిగ కొనసాగుతూ ప్రతి మూడు సంవత్సరాలకు కొత్త రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ లు వేస్తూ పాతవారిని బయటకు వెళ్లగొడుతూ తాను మాత్రం వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగుతు 1994 నుంచి ప్రస్తుతం 2025లో విద్యార్థులకు నాయకత్వం వహిస్తున్న 60 సంవ త్సరాలు నిండిన నాయకుడు మంద కృష్ణ మాదిగ, 60, 20 నాయకత్వం నడుస్తుంది. 2000 సంవత్సరంలో రిజర్వేషన్ వర్గీకరణ జరిగిన తర్వాత అణ గారిన కులాల ఐక్య వేదిక, మహాజన సంఘర్షణ సమితి సంవస్థల ఏర్పాటు ఇతర కులాల గురించి మాదిగల పోరాటం చేశారు.2001 నుంచి తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కేసీఆర్ తెరాస పేరుతో ప్రారంభం అయ్యింది. సామాజిక తెలంగాణ పేరుతో మందకృష్ణ సైకిల్‌యాత్ర, తెలంగాణ రాష్ట్ర కొరకు సపరేట్‌గా పోరాటం 2004లో వర్గీకరణను కొట్టివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు. ఈ తీర్పును మంద కష్ణ మాదిగ పట్టించు కోలేదు... ఎలాంటి ఉద్యమం చేయలేదు... కాని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఉషామేహరా కమిషన్ వేసింది. 2006లో కరీంనగర్ పార్లమెంట్ కు ఉప ఎన్నిక వచ్చింది. ఈ ఎన్నికలలో కేసీఆర్‌ను ఓడించటానికి కాంగ్రెస్ ను గెలిపించటానికి తెలంగాణ పది జిల్లాల నుండి ఉద్యమ కారులను కరీంనగర్ కు పిలిపించి కేసీఆర్ వ్యతిరేకంగా అంటే తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేయించాడు. అంటే తెలంగాణ వ్యతిరేకి అనే ముద్ర పడింది. కాంగ్రెస్ తో పది కోట్లు తీసుకొని మాదిగ జాతిని తెలంగాణకు వ్యతిరేకిగా పనిచేయించాడు. పోరాటం చేసిన మాదిగలు మంద కష్ణ మాదిగ పిలుపు మేరకు ఇతర వర్గాలకోసం పోరాటం మొదలైంది. గుండె జబ్బుల పిల్లల కోసం బీజేపీ శ్రీ కిషన్ రెడ్డితో కలసి పోరాటం,వృధాప్య పించన్ల కోసం, వికలాంగుల కోసం, రాజకీయ నాయకుల కు అవమానం జరుగుతే వారి కోసం ఉద్యమం చేయటం, ధర్నాలు చేయటం నిత్యం మాదిగలు ఇతరుల కోసం మంద కష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం చేయటం చేశారు.

నవతెలంగాణ : బీజేపీకి ఎలా దగ్గరయ్యారు ?

సతీష్: బిజెపితో జోడికి బీజం రాష్ట్ర మీటింగ్ కు బీజేపీకి చెందిన కిషన్ రెడ్డి ని ఆహ్వానిస్తు చిన్నగా బీజేపీకి సక్యాత గా ఉండే విధంగా మాదిగ ఉద్యమ కారులకు అలవాటు చేయడం జరిగింది. వర్గీకరణ పేరుతొ గాంధీ భవన్ దగ్ధం చేశారు.2009 ఫిబ్రవరిలో సోనియా గాంధీ గారు హైదరాబాద్ పర్యటనకు వస్తున్నా సమయంలో సోనియా గాంధీ సభను అడ్డుకోవాలి అడుగడుగునా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయాలని చెబుతూ, సీక్రెట్గా గాంధీ భవన్‌కు తగులబెట్టాలని హైదరాబాద్, అబిడ్స్ చెందిన సురేందర్, దేవేందర్, మహేష్లను మందకృష్ణ, పురమాయింపు, వారికీ జాగ్రత్తలు చెప్పకుండా వాళ్లకు వాళ్లే తగులబడేటట్లు చేసి వారి సమాధుల మీద రాజకీయ పునాదులు వేసుకున్న వ్యక్తి మందకృష్ణ, 2009 లో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. రాజశేఖర్ రెడ్డి ప్రమాదవ శాత్తు చనిపోవటం.. రోశయ్య ముఖ్యమంత్రి కావటం. తర్వాత కిరన్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ఉద్యమం ఉదతం కావటం 2014లో సోనియాగాంధీ రాష్ట్రన్ని ప్రకటించడం జరిగిపోయింది. 2014 లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కేసీఆర్ బేగంపేట్ ఎయిర్ పోర్ట్ నుండి గుర్రాలు ఒంటెలు, ఏనుగులతో ఊరేగింపు... అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు తెలంగాణ రాష్ట్రంలో తెరాస, కేంద్రంలో బీజేపీ సర్కార్ ఏర్పాటు అయ్యింది.

నవతెలంగాణ : కేసీఆర్ సీఎం అయిన తర్వాత వర్గీకరణ విషయంలో ఆయన స్పందన ఎలా ఉండేది ?

సతీష్ : 2014 తెలంగాణలో తెరాస ప్రభుత్వం కేసీఆర్ ముఖ్యమంత్రి. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రధానిగా నరేంద్రమోడీ కేంద్ర ప్రభుత్వం చేతుల్లో వర్గీకరణ ఉషామేహరా కమిషన్ రిపోర్ట్ వచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 341ను సవరిస్తూ వెంటనే వర్గీకరణ చేయాలని టిఆర్ఎస్. ప్రభుత్వం అడుగలేదు. కృష్ణ మాదిగ కూడా ఎలాంటి పోరాటం చేయలేదు. ఉషామేహరా కమిషన్ రిపోర్ట్ ను 2014 నుండి 2024 వరకు అంటే పది సంవత్సరాల మోడీ బీజేపీ ప్రభుత్వం పట్టించు కోలేదు..వర్గీకరణను పట్టించుకోవాలని మంద కృష్ణ, కిషన్ రెడ్డి అడుగలేదు. కాని టిఆర్ఎస్. ప్రభుత్వం మాత్రం అసెంబ్లీలో వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి కేంద్రానికి పంపించి చేతులు దులుపుకున్నది. 10 సం?లు వర్గీకరణను పట్టించుకోలేని మోడి మాదిగల సభకు హజరైయ్యారు.2023 నవంబర్ లో సికింద్రాబాద్ ఫరెడ్ గ్రౌండ్‌లో మాదిగల సభ, ప్రధాని నరేంద్ర మోడీ హాజరు, మంది కృష్ణ మోడీ కౌగిలి... అర్ధ గంటసేపు మంద కృష్ణ ఎడుపు... తమ్ముడా కృష్ణా నీ క్రింద పనిచేస్తానని మోడీ... 2023 అసెంబ్లీ ఎన్నికలకు ఎమ్మార్పీఎస్ మంద కష్ణ మాదిగ బిజెపికి మద్దతు హెలిక్యాప్టర్లో సభలకు తిరుగుతూ బీజేపీకి మాదిగలు ఓట్లు వేయాలని ప్రచారం చేసిండు.ఇలా మోడి కాళ్ల కింద మాదిగల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారు.

తెలంగాణలో రేవంత్ సర్కార్.. మంద కష్ణ, బేజార్. 2023 డిసెంబర్ 3న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి. వర్గీకరణ మీద 7గురి జడ్జి లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మనసం వాదనలు అన్ని రాష్ట్రాల అభిప్రాయాలు తెలుపాలని రాష్ట్రాలకు నోటీసులు, తెలంగాణ ప్రభుత్వంకు కూడా సుప్రీం కోర్టు నోటీసులు.. వెంటనే సిఎం రేవంత్ రెడ్డి రెస్పాండ్... మంత్రి దామోదర్ రాజానర్సింహకి వర్గీకరణ గురించి చెప్పి నిష్టనాతులైన కౌన్సిల్‌కు నియమించి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుతో వర్గీకరణ మీద సుప్రీం కోర్టులో వాదనలు వినిపించిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం...పంజాబ్ ప్రభుత్వం నియమించిన ఆడ్వొకెట్స్ కలల వర్గీకరణ కేసు వాదించి గెలిపించారు.. సుప్రీం కోర్టు వాదనల సమయంలో మంద కృష్ణ మాత్రం సుప్రీం కోర్టు దగ్గర మెట్లు ఎక్కుతూ దిగుతూ మీడియాకు ఫోజ్లు ఇస్తున్నాడు.





విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ- ఆత్మకూర్

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకటి శ్రీహరి అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విశ్వ భారతి హైస్కూల్ 30వ వార్షికోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా విద్యలను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థులు దేశం గర్వించే స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులకు ఎన్సీసీ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం బాలరాజు చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు పరమేష్, నల్లగొండ శ్రీనివాసులు, మొగిలి గంగాధర్ గౌడ్, తులసిరాజు ,రహమతుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



అలుపెరగని సేవలో 'ఐక్యతాపౌండేషన్ '

- నిరంతరం సామాజిక దృక్పదంతో అడుగులు
- సేవలను ప్రశంసించాల్సిన సమయం ఇదే
- విద్య వైద్యం ఉపాధి బాటలో ముందుకు
- ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కల్వకుర్తి నియోజకవర్గం హైదరాబాద్ పట్టణానికి అతిసమీపాన ఉంది. ఆమన్‌గల్ వెల్దండ మద్యలో ఆర్‌ఆర్‌ఆర్ రహదారి పనులు జరుగుతున్నాయి. రాష్ట్ర రాజధానిలో ఏ చిన్న ఘటన జరిగినా... అది కల్వకుర్తిలో ప్రభావం చూపుతోంది. నల్లగొండ మహబూబ్‌నగర్, శ్రీశైలం, ప్రధాన రహదారులు ఇప్పుడు కల్వకుర్తి నుండే వెళ్తుంటాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణను కలిపే సిద్ధేశ్వరం సోమశీల జాతీయ రహదారి సైతం కల్వకుర్తి నుంచి పోవడం విశేషం. ఇన్ని వసతులున్న కల్వకర్తి ప్రాంత వాసులు మౌళిక వసతుల కోసం పడే బాదలు వర్ణనాతీతం. ఇక్కడ పరిశ్రమలు లేవు. పీజీలు, సాంకేతిక విద్య పూర్తి చేసిన వారు సైతం ఉపాధి లేక ఇజీఎస్ పనులకు పోతున్నారు. ఇది గమనించిన ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి కల్వకుర్తి పట్టణానికి హైదరాబాద్ నుంచి కంపెనీలను రప్పించి ఇక్కడ ఉద్యోగ మేళా నిర్వహించారు. వందలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ప్రతి ఏటా మార్చి 25న ఉద్యోగ మేళా నిర్వహించి యువతకు బరోసా ఇస్తున్నారు. ఉద్యోగం పొందిన వారికి మెళుకువలు చెబుతూ... రానివారికి నైపుణ్యం వెలికి తీసి ఉపాధి పొందేలా యువతకు అవగహన కల్పిస్తున్నారు. వీటితో పాటు వైద్య సహాయం అందజేస్తున్నారు. కంటి ఆపరేషన్‌ల కోసం శంకరాలయ నేత్రాలయం సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్లు, అధ్ధాల పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా వేలాది మందికి చూపు ప్రధానం చేశారు. ఇంకా దూర ప్రాంతంలో వైద్యం చేయించుకోవడానికి అంబులెన్సు సౌకర్యం కల్పించారు. నిరుపేదలకు ఇంటి నిర్మాణం చేయించి ఇచ్చారు. వందల పాఠశాలలకు మౌళిక వసతులు ఏర్పాటు చేశారు. కొంత మంది ఐక్యతాపౌండేషన్ చైర్మెన్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను జీర్ణియించుకోవడం లేదు.ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం తీసుకోకుండా చేస్తున్న సహాయ సహకరాలను సైతం విమర్శలు చేయడం పట్ల ఈ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





మనిషికి మౌళిక అవసరాలైనా విద్య , వైద్యం, ఉపాధి అవసరాలను తీర్చాలన్న తపన ఆయనలో ఉంది. అందుకే నిరంతరం పేదలు, బడుగు బలహీన వర్గాల వారికి అపన్నహస్తం అందిస్తూ వస్తున్నాడు. సొంత డబ్బులు ఖర్చు చేస్తూ... కల్వకుర్తి నియోజకవర్గంలో వారు చేస్తున్న సేవా కార్యాక్రమాల వల్ల అధికార పార్టీ వారితో పాటు ప్రతిపక్ష నేతలను సైతం ఆశ్చర్య పరుస్తున్నాయి. ఐక్యతాపౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి చేస్తున్న సహాయ సహకారాల వైపు కల్వకుర్తి ప్రజలు చూస్తున్నారు.ఒక పథకం ప్రకారం ప్రజల అవసరాలను తీర్చుతున్నారు. మేఘా జాబ్‌మేళా పెట్టి వందలాది మందికి ఉపాధి కల్పించిన ఆయన ఆతర్వాత ఉద్యోగంలో చేరిన వారికి అనేక సలహాలు సూచనలు అందజేస్తున్నారు. ఉద్యోగం కోసం వచ్చి కొన్ని కారణాల వల్ల కంపెనీలో చేరని వారికి వారిలో ఉన్న నైపుణ్యతను గుర్తు చేస్తూ... వారికి మరోసారి ఉద్యోగం వచ్చేలా అవగహన కల్పిస్తున్నారు. దీంతో నిరంతర ప్రక్రియతో ముందుకు వెళ్తున్నారు.అందుకే యువత యావత్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి వైపు చూస్తున్నారు.





విద్య వైద్యం ఉపాధి ఐక్యతాపౌండేషన్ లక్ష్యం

నేను ఎన్‌ఆర్‌ఐగా అమెరికాలో ఉంటూనే ఐక్యతా పౌండేషన్ సేవలకు శ్రీకారం చుట్టాను.నేను ఈ ప్రాంత ప్రజల అవసరాలను అధ్యయనం చేశాను. ముఖ్యంగా యువత కోసం మనం ఏమి చేయవచ్చో ఆలోచించాను. వారిలో ఉన్న నైపుణ్యతను బయటకు తీసి వారికి కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించ వచ్చున్న ఆలోచనతో జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టాను. ఇంకా విద్య, వైద్యం, ఉపాధి కోసం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నాను. ఇది నిరంతర ప్రక్రియ నిరంతరం జరుగుతుంది.ఎవరు ఎన్ని విమర్శలు చేసినా నేను పట్టంచుకోను.



కంపు ..కంపు

- ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి హాని
- నిబంధనలు విరుద్ధంగా వ్యర్థాలను పారవేత
- దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం జాతీయ రహదారి శ్రీశైలం - హైదరాబాద్ రోడ్డు పై పిరాట్వనిపల్లి గ్రామ శివారు పరిధిలో గురువారం సెప్టిక్ ట్యాంక్ ఒక గ్రామంలో లోడ్ చేసుకున్న వ్యర్థాలను జాతీయ రహదారిపై మధ్యాహ్నం పట్టపగలే వ్యర్థాలను సెప్టిక్ ట్యాంకి డ్రైవర్ కిందికి వదిలాడు. అది గమనించిన సమీప రైతులు సెప్టిక్ ట్యాంకు వెంబడించి ఆపే ప్రయత్నం చేయగా విననట్లు వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. దుర్వాసన వ్యాపించి ఇబ్బందులకు గురయ్యారు. గతంలో నాటిన హరితహారం చెట్లు మొదట్లో పోసి కంపు సృష్టించారు. రోజు

జాతీయ రహదారి పక్కన సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలు వదలడం వల్ల నీరు, నేల, గాలి కాలుష్యం చెందుతాయి. ఇది పర్యావరణ వ్యవస్థకు, జీవరాశులకి హానికరంగా మారుతున్నాయి. కంపు వ్యర్థాల నుండి వచ్చే దుర్వాసన, కాలుష్యం ప్రజల ఆరోగ్యానికి హానికరం. ఇది శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధులు, ఇతర అనారోగ్యాలకు దారితీస్తుంది. వ్యర్థాల నిర్వహణ వ్యర్థాలను పారవేయడానికి సరైన పద్ధతులు అవసరం. వ్యర్థాలను సేకరించి, వాటిని పారవేయడానికి ప్రత్యేకంగా నిర్మించిన ప్రాంతాలకు తరలించాలి. ప్రజలు వ్యర్థాలను రహదారి పక్కన పారవేయకుండా అధికారులు చూడాలి. దీని కోసం అవగాహన కల్పించినిబంధనలు విరుద్ధంగా వ్యర్థాలను రహదారి పక్కన పారేస్తే కఠినమైన శిక్షలు విధించాలని ప్రజలు , ప్రయాణికులు కోరుతున్నారు.



మొత్తం వ్యవసాయ పనులలో పచ్చటి పంట పొలాల్లో ఉన్న మాకు దుర్వాసన వస్తుంటే భరించలేకపోతున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు.

జాతీయ రహదారిపై ఇలా దుర్వాసన



జాతీయ రహదారిపై ఇలా దుర్వాసన వచ్చే వ్యర్థాలను వదలడం పర్యావరణానికి ప్రజలకు, ప్రయాణికులకు అనారోగ్యానికి గురి చేసే విధంగా మారుతున్నాయి. పక్కనే ఇండ్లలో నివాసం ఉంటున్నాం కంపు కొడుతుంది.

మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృత కాకుండా చూడాలని అధికారులను కోరుతున్నాం.

-మాజీ ఎంపిటిసి, మల్లేష్ యాదవ్, అయ్యవారిపల్లి

యజమానిపై కేసు నమోదు చేయిస్తాం



జాతీయ రహదారిపై సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను వదలడం సరైంది కాదు ట్యాంకర్లకు ఏర్పాటు చేసుకున్న చోటే వదలాలి. ప్రజలు రైతులు రోడ్డుపై కొన్ని వేల మంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. శ్రీశైలం ఉమామహేశ్వరం మద్దిమడుగు వెళ్లే భక్తులు రోడ్డు ఇరువైపులా కూర్చొని భోజనాలు చేస్తుంటారు. వారికి ఆటంకం కలిగించినట్లే వ్యర్థాల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది. ఏ గ్రామ శివారు పరిదో తెలుసుకొని ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శితో పూర్తి సమాచారం తీసుకొని పోలీసుల ద్వారా ట్యాంకర్ యజమానిపై కేసు నమోదు చేయిస్తాం

ఎంపీడీవో, మోహన్ లాల్, ఉప్పునుంతల.